

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 293 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 20, సెప్టెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# అభివృద్ధి పేరుతో.. అప్పులు ?











డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



- రాష్ట్రాలు ఆర్థికంగా దెబ్బతిని అప్పుల పాలు
- చోద్యం చూస్తోన్న కేంద్రం
- హెచ్చరిస్తున్న ఎన్నికల సంఘం, సుప్రీం కోర్టు
- రాష్ట్రాల ఇష్టారీతి అప్పులకు కేంద్రం అనుమతి
- జీతాలు కూడా చెల్లించలేని స్థితిలో రాష్ట్రాలు
- ప్రజల నెత్తిన భారం
- మోడీ ఆధ్వర్యంలో దెబ్బతింటున్న రాష్ట్రాల మధ్య సఖ్యత

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

రాష్ట్రాలు ఆర్థికంగా దెబ్బతిని అప్పులపాలు అయినా.. కేంద్రం చోద్యం చూస్తోంది. ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు అభివృద్ధి పేరుతో అప్పులు చేస్తున్నారు. పలు సందర్భాల్లో ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరిస్తోంది. ఉచిత పథకాలతో జీతాలు కూడా చెల్లించడం గగనంగా మారుతోంది. ఈ దుస్థితి పోవాలి. ఇందుకు తెలుగు రాష్ట్రాల్లో అప్పులే నిదర్శనం. ఇలా ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు అప్పులు చేయడం, అందుకు కేంద్రం అనుమతించడం, ఆ భారం ప్రజలు భరించాల్సి రావడం ఎంతకాలం అన్నది ప్రశ్నించుకోవాలి. రాష్ట్రాలు జీతాలు కూడా సక్రమంగా చెల్లించు కోలేక, ఉద్యోగులు రిటైర్ అయితే బెనిఫిట్స్ చెల్లించలేక నానాయాతన పడుతున్నాయి. అయినా ఉచిత పథకాలు, పెన్షన్లనే అభివృద్ధిగా చూపుతున్నారు. వీటన్నిటికన్నా రాజకీయ నాయకుల జీతభత్యాలే అత్యధికంగా ఉంటున్నాయి. దీనిని కూడా ముందుగా అరికట్టాలి. రాజకీయంగా దుబారాలపై దృష్టి పెట్టాలి. ఇకపోతే కేంద్రం కూడా రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బతీయడం..వారు పథకాలను సక్రమంగా అమలు చేయలేక పోవడం...అప్పులను బూచిగా చూపి దెబ్బతీయడం వంటి ప్రణాళికలతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. మోడీ అధికారంలోకి వచ్చాక కేంద్ర రాష్ట్రాల మధ్య సఖ్యత దెబ్బతినడానికి ఇదే కారణం. రాష్ట్రాల ఆదాయ వనరులను దెబ్బతీయడమే గాకుండా నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు రావాల్సిన మొత్తాలను జిఎస్టీ ద్వారా అందడం లేదు. ప్రధానంగా కేంద్ర పన్నుల్లో

- మిగతా 2లో..

## మద్రాస్ హైకోర్టుకు బాంబు బెదిరింపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్19(జై భీమ్ న్యూస్): పాఠశాలలకు, కళాశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, విమానాశ్రయాలకు, హైకోర్టులకు ఇలా వరుసగా బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా మద్రాస్ హైకోర్టుకు శుక్రవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. మద్రాస్ హైకోర్టు అధికారిక ఈమెయిల్ ఐడీకి ఈ బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన కోర్టు సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో ఘటనాస్థలికి చేరుకొని తనిఖీలు చేపట్టారు. కోర్టు ప్రాంగణంలోని లాయర్లను బయటకు పంపి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, ఇవాళ ఉదయం బాంబే హైకోర్టుకు కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. కోర్టును బాంబులతో పేల్చేస్తామని శుక్రవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తి మెయిల్ చేశాడు. దాంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అదనంగా పోలీస్ బలగాలను రప్పించి ముందుజాగ్రత్త చర్యగా భద్రతను కట్టుదిట్టం చేశారు. వారం వ్యవధిలో బాంబే హైకోర్టుకు బెదిరింపులు రావడం ఇది రెండోసారి కావడం గమనార్హం.

## అమెజాన్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ చేతన్ కృష్ణతో సమావేశం




## శ్రీరాంనగర్ ముంపు సమస్యకు పరిష్కారం



**హుస్సేన్‌సాగర్ నాలాను కలుపుతూ కాలువ నిర్మాణం**

**దోమలగూడ, బాగ్‌లింగంపల్లిలో పర్యటించిన హైడ్రా కమిషనర్**

**ఆశోక్‌నగర్‌లో వరద కాలువ విస్తరణకు కమిషనర్ ఆదేశం**

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

నగరంలో నీట మునిగిన లోతట్టు ప్రాంతాలను హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ శుక్రవారం కూడా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. బాగ్‌లింగంపల్లిలోని శ్రీరాంనగర్ కాలనీతో పాటు.. దోమలగూడలోని గగన్‌మహల్, అశోక్‌నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో తమ ప్రాంతాలు నీట మునుగుతున్నాయని స్థానికులు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. వర్షం పడితే వణికిపోవాల్సి వస్తోందని... బాగ్‌లింగంపల్లిలోని శ్రీరాంనగర్ కాలనీ వాసులు హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ ముందు వాపోయారు. లోతట్టు ప్రాంతంలో ఉన్న తమ కాలనీలో పెద్దమొత్తంలో వరద నీరు వచ్చి చేరుతోందని అన్నారు. గతంలో ఇక్కడ ఉన్న ఖాళీస్థలంలోంచి హుస్సేన్‌సాగర్ నాలాలోకి

- మిగతా 2లో..

## దళితుల అభ్యున్నతికి నేను కట్టుబడి ఉంటా

### మంత్రి వివేక్ వెంకటస్వామి



**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన దళిత జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర మహాసభలో ముఖ్య అతిథిగా కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నుండి వచ్చిన దళిత జర్నలిస్టులను కలుసుకోవడం ఆనందంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "దళిత సోదరుల హక్కులు దక్కించుకోవడమే ప్రధాన లక్ష్యం" అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో దళితుల సమస్యలపై ఇప్పటికే చర్చ జరిగినట్లు గుర్తు చేశారు. బడ్జెట్‌లో 18 శాతం నిధులు కేటాయిస్తే దళితుల సమస్యల పరిష్కారం

- మిగతా 2లో..

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# అభివృద్ధి పేరుతో అప్పులు ?

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర వాటా నిధులకు సంబంధించి కూడా అన్యాయమే జరుగుతోంది. మొత్తం పన్నుల్లో 42శాతం నిధులను రాష్ట్రాలకు పంపిణీ చేయాల్సి ఉండగా గడిచిన సంవత్సరాల్లో 37 శాతం నిధులనే పంపిణీ చేసింది. ఇప్పుడు జీఎస్టీ ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రాల ఇప్పుడు మరింత ఖర్చుల భారం పెరిగే అవకాశం ఉంది. ఏటా 5వేల కోట్ల ఆదాయం కోల్పోతామని ఇప్పటికే డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదాయం తగ్గినా ప్రజలకు మేలు జరగాలని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు, ఇకపోతే వివిధ పథకాలతో కాకుండా నేరుగా ఉమ్మడి పథకాలకు కేంద్ర రాష్ట్రాలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. పన్నుల వాటా నిధులను సక్రమంగా విడుదల చేయడానికి కేంద్రం చొరవ తీసుకోవాలి. ఉచిత పథకాల పుణ్యమా అని అనేక రాష్ట్రాల్లో అప్పులపైనే భారం వేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఇందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలే నిదర్శనం. ఇకపోతే ఎముకే లేదన్నట్లుగా అనేక రాష్ట్రాలు కూడా ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేస్తూ పోతున్నాయి. అప్పులు చేస్తూ సంక్షేమం పేరిట ఆర్థికస్థితిని దివాళా తీయి స్తున్నాయి. విభజన హామీలతో పాటు, అనేకపథకాల అమలుకు సంబంధించిన నిధులు కూడా కేంద్రం సక్రమంగా ఇవ్వడం లేదు. వైఎస్ జగన్, కెసిఆర్‌లు దుబారాలు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. దీంతో రాష్ట్రాల ప్రగతి కుంటు పడుతోంది. అదే సమయంలో అప్పులు తెచ్చుకున్నా ఉదార పథకాలకు పందేరం చేస్తున్నారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. అప్పులు చేసిన డబ్బులతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ఆర్థికస్థితి బలంగా ఉందని ఉభయ తెలుగురాష్ట్రాల సిఎంలు నిస్సిగ్గుగా ప్రకటిస్తున్నారు. నిజానికి అప్పులతో రాష్ట్రాలు కుదేలవు తున్నాయి. మరోవైపు రాష్ట్రాలకి ఎంతో చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వ ప్రచారం చేసుకుంటున్నది. ఏమి చేశారో వివరాలు చెప్పడం లేదు. ఎపిలో కీలకమైన రెవెన్యూ లోటు అంశం ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉండిపోయింది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత 2014-15లో ఎపి రాష్ట్ర లోటు రూ.16వేల కోట్లుగా ఉన్నట్లు కాగ్ తేల్చింది. ఈ వివరాలను రాష్ట్ర అధికారులు కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లారు. అయితే, వీటిని మోడీ సర్కారు పట్టించు కోలేదు. అలాగే తొలి ఐదేళ్ల కాలానికి సంబంధించి కూడా లోటు వివరాలను ఎప్పటికప్పుడు రాష్ట్ర అధికారులు కేంద్రానికి సమర్పించారు. పోలవరం అంచనాలపై పదేపదే చెబుతూ నిధులు విడుదల చేయాలని కోరారు. విద్యుత్, వ్యవసాయ రంగాల్లో సంస్కరణలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణ బాధ్యతతమదేనని చెప్పుకున్న కేంద్రం కేవలం రూ.1500 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొంది. రాష్ట్ర పథకాలకు కేంద్రం అందించే నిధుల్లో కూడా కోతలు పెరుగుతున్నట్లు ఆర్థికశాఖ చెబుతోంది. మోడల్ స్కూల్స్, పోలీస్ మోడర్నైజేషన్ స్కీమ్, మెగా ఫుడ్ ప్రాసెసిరగ్ యూనిట్లు, ఇతర నీటిపారుదల, రహదారుల నిర్మాణంవంటి పథకాలకు నిధులు తగ్గినట్లు ఆర్థికశాఖ చెబుతోంది. రాష్ట్ర విభజన సమయంలో ఏడు వెనుకబడిన జిల్లాలకు ఆర్థికసాయం చేస్తామని చెప్పిన కేంద్రం మూడేళ్లకే చేతులెత్తేసింది. నీతి ఆయోగ్ ఏర్పాటు సందర్భంగా ప్రధాని మోడీ కూడా కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కొత్త నిర్వచనం ఇచ్చారు. కానీ మోడీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవడం లేదన్న విమర్శలు వస్తూనే ఉన్నాయి. నిధుల కేటాయింపు మొదలు, అభివృద్ధి పనులు కూడా పరస్పర విశ్వాసంతో కొనసాగించాలి. రాష్ట్రాలు తప్పుదోవ పడుతున్న సందర్భంలో అవసరమైన హెచ్చరికలు కూడా చేయాలి. తాజాగా మారిన రాజకీయాల క్రమంలో ఆయా రాష్ట్రాల ఆర్థిక స్తితిపైనా నీతి ఆయోగ్ ద్వారా హెచ్చరికలు చేయడం మంచిదే. ఇకపోతే సిఎంలుగా ప్రతి ఒక్కరూ ప్రధానితో నిరంతరం సమీక్షిం చుకునే అవకాశాలు ఉండాలి. కనీసం ఒక్కో రాష్ట్రానికి ప్రధాని నెలలో ఒక రోజయినా సమయం కేటాయించి రాష్ట్రాల బాగోగులు, సమస్యలు చర్చించాలి. నీతి ఆయోగ్ సమావేశా లను కూడా కనీసం మూడు నెలలకో మారయినా సమావేశ పరచి చర్చిస్తే మంచిది. ధాన్యం సేకరణ, నదీజలాల కేటాయింపు సమస్యలు, విద్యుత్ సమస్యలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు వంటివి ఏవైనా కేంద్రం కూడా పెద్ద తరహాలో రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అప్పుడే కేంద్ర రాష్ట్రాల మధ్య బంధం బలోపేతం అవుతుంది. పార్టీలు వేరయినంత మాత్రాన దేశం వేరు కాదన్న విషయం ఆయా రాష్ట్రాల సిఎంలు కూడా గమనించాలి. పాలనాపరమైన విషయాల కోసం కేంద్రంతో నిత్యం సంబంధాలు నెరపాల్సిందే. అప్పుడే దేశ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఉమ్మడిగా ప్రణాళికలు రూపొందించే అవకాశం ఏర్పడుతుంది.

# జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రండ్ చీఫ్ యాసిన్ మాలిక్ సంచలన విషయాలు వెల్లడి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్19(జై భీమ్ న్యూస్):**

జైలులో ఉన్న కశ్మీర్ వేర్పాటువాద నేత, జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రండ్ చీఫ్ యాసిన్ మాలిక్ సంచలన విషయం వెల్లడించారు. 26/11 ముంబై దాడుల ప్రధాన సూత్రధారి హాఫీజ్ సయీద్‌ను 2006లో పాకిస్థాన్‌లో తాను కలుసుకున్నందుకు అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ తనకు కృతజ్ఞతలు తెలిపారని పేర్కొన్నారు. గత ఆగస్టు 25న ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో యాసిన్ మాలిక్ ఈ విషయం తెలిపారు. ఈ అఫిడవిడ్ ప్రతిని బీజేపీ నేత అమిత్ మాలవీయ షేర్ చేశారు. పాకిస్థాన్ నుంచి తాను న్యూఢిల్లీకి తిరిగిరాగానే డీబ్రీఫింగ్ ఎక్సర్‌సైజ్‌లో భాగంగా ఐబీ స్పెషల్ డైరెక్టర్ వీకే జోషి తనను న్యూఢిల్లీలోని ఓ హోటల్‌లో కలిశారని, ప్రధానిని కలిసి ఆ వివరాలు తెలియజేయాల్సిందిగా తనను కోరారని యాసిన్ మాలిక్ తెలిపారు. అదే రోజు సాయంత్రం తాను మన్మోహన్ సింగ్‌ను కలిసినట్టు చెప్పారు. అప్పుడు జాతీయ భద్రతా సలహాదారు ఎన్‌కె నారాయణ్ కూడా అక్కడే ఉన్నారని అన్నారు. హాఫీజ్ సయీద్‌తో సమావేశం వివరాలను చెప్పినప్పుడు తన ప్రయత్నాలు, అంకితభావాన్ని వారు ప్రశంసించారని చెప్పారు. ఐడీ స్పెషల్ డైరెక్టర్ వీకే జోషి విజ్ఞప్తితోనే తాను హాఫీజ్‌ను, ఇతర పాక్ మిలిటెంట్ లీడర్లను కలిసానని, అయితే ఆ తర్వాత దురదృష్టవశాత్తూ తాను పాల్గొన్న సమావేశాన్ని వేరే కోణంలోంచి చిత్రీకరించారని మాలిక్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌లో 2006 జరిగిన సమావేశానికి వెళ్లడం తాను వ్యక్తిగత చొరవతో తీసుకున్నదని కాదని, పాకిస్థాన్‌తో 'అనధికారిక' శాంతి ప్రక్రియలో భాగంగానే భారత ఇంటెలిజెన్స్ అధికారుల విజ్ఞప్తి మేరకే జరిగిందని యాసిన్ మాలిక్ వెల్లడించారు. పాక్ ప్రధానితో సహా ఫహీజ్ సయీద్, ఇతర పాక్ మిలిటెంట్ లీడర్లను కలుసుకోవడం వల్ల కశ్మీర్ అంశంపై శాంతి ప్రక్రియకు ప్రధాని మన్మోహన్‌కు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఐడీ ప్రత్యేక డైరెక్టర్ వీకే జోషి తనను ఢిల్లీలో కలిసి కోరినట్టు తెలిపారు. అందుకు అంగీకరించిన తాను సయీద్, ఇతర నేతలను పాకిస్థాన్‌లో జరిగిన యునైటెడ్ జిహాద్ కౌన్సిల్ సమావేశంలో కలుసున్నానని వెల్లడించారు. ఇది బహిరంగంగానే జరిగిదని, సమావేశం వివరాలను కూడా తాను భారత అగ్రనాయకత్వానికి తెలియజేశానని చెప్పారు. తనపై బనాయించిన కసులో 2006 సమావేశాన్ని ఎంతమాత్రం పరిగణనలోకి తీసుకోరాదని యాసిన్ మాలిక్ పేర్కొన్నారు. ఇది తనను వంచించడమే అవుతుందన్నారు. తనను శాంతి, సామరస్యానికి పాటుపడిన వ్యక్తిగానే చూడాలన్నారు. అయితే ఇందుకు విరుద్ధంగా పాక్ సమవేశం జరిగిన 13 ఏళ్ల తర్వాత, అది కూడా 370వ అధికరణ, 35ఎ అధికరణ రద్దుకు ముందు తనపై కేసు బనాయించి, తనపై టెర్రరిస్టు ముద్ర వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. టెర్రర్ ఫండింగ్ కేసులో 2017లో యాసిన్ మాలిక్‌కు జీవిత ఖైదు విధించారు. అయితే శిక్షను మరింత పెంచి మరణశిక్ష విధించాలని నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఢిల్లీ హైకోర్టును ఇటీవల కోరింది. దీనిపై నవంబర్ 10వ తేదీలోగా జవాబివ్వాలని యాసిన్ మాలిక్‌ను కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో యాసిన్ మాలిక్ తాజా అఫిడవిట్‌ను దాఖలు చేశారు. 2022లో విచారణ కోర్టు యాసిన్ మాలిక్‌ను టెర్రర్ ఫండింగ్ కేసులో దోషిగా నిర్ధారిస్తూ యావజ్జీవ ఖైదు విధించింది. మరణశిక్ష విధించేందుకు అర్హమైన అరుదైన కేసుగా ఈ కేసును భావించడం లేదని స్పష్టం చేసింది. కశ్మీర్‌లో అశాంతిని సృష్టించేందుకు పాకిస్థాన్ బేస్డ్ గ్రూపులతో యాసిన్ మాలిక్, హాఫీజ్ సయీద్, సైయద్ సలాహుద్దీన్, షబీర్ షా కుట్ర పన్నినట్టు ఎన్ఐఏ ఆరోపణగా ఉంది. కాగా, జేకేఎల్ఎఫ్‌పై నిషేధాన్ని 'ఉప' ట్రిబ్యునల్ ఇటీవల మరో ఐదేళ్లపాటు పొడిగించింది.

# శ్రీరాంనగర్ ముంపు సమస్యకు పరిష్కారం

మొదటి పేజీ తరువాయి

వరద నీరు చేరేదని.. అక్కడ పైపులైను దెబ్బతినడంతో సమస్య తలెత్తుతోందని చెప్పారు. 450 ఇళ్లు వరద నీటిలో మునుగుతున్నాయని స్థానికులు వాపోయారు. గురువారం, శుక్రవారం వరుసగా హైడ్రా కమిషనర్ వచ్చి సమస్య తీవ్రతను పరిశీలించడం, పరిష్కారానికి చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

**ఖాళీ స్థలంలోంచి కాలువ నిర్మాణం..**

శ్రీరాంనగర్ కాలనీని ముంచెత్తిన వరద నీరు హుస్సేన్‌సాగర్ నాలాలో కలిసేలా ఇక్కడ ఉన్న ఖాళీస్థలంలో కాలువ నిర్మాణాన్ని చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ చెప్పారు. కాలువ తవ్వకం పనులను హైడ్రా కమిషనర్ పరిశీలించారు. శ్రీరాంనగర్ కాలనీలో చేరిన వరద నీటిని హైడ్రా హెవీ మోటర్లు పెట్టి తోడించడాన్ని చూశారు. ఇక్కడ ఖాళీ స్థలం ప్రభుత్వానికి చెందినదని.. ఇందులోంచి గతంలో ఉన్న పైపులైన్లను పునరుద్ధరిస్తున్నామని కమిషనర్ చెప్పారు. ఒక వేళ ఈ స్థలం తమదని ఎవరైనా చెబితే.. టీ.డీ.ఆర్ కింద నష్టపరిహారానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అంతే కాని గతంలో ఉన్నపైపులైన్లను క్లోజ్‌చేయడం సరికాదన్నారు.

**వరద తగ్గాక పూడికను తొలగిస్తాం..**



దోమలగూడలోని గగన్‌మహల్ ప్రాంతం, హుస్సేన్‌సాగర్ నాలాలో పూడికను తొలగిస్తే చాలావరకు సమస్య పరిష్కారం అవుతుందని స్థానికులు హైడ్రా కమిషనర్‌కు తెలిపారు. హుస్సేన్‌సాగర్ నాలాలో వరద ప్రవాహ తీవ్రతను, ఆటంకాలను అక్కడ నీట మునిగిన అపార్టుమెంట్లు పైకి ఎక్కి కమిషనర్ పరిశీలించారు. నాలా ఆక్రమణలతో పాటు.. వరద సాఫీగా సాగకపోవడానికి కారణాలను తెలుసుకున్నారు. వరద పోటెత్తడంతోనే పరిసరాల్లోకి నీళ్లు వచ్చి చేరుతోందన్నారు. వరద ప్రవాహ తీవ్రత తగ్గిన వెంటనే జే.సీ.బీ,లను కాలువలోకి దించి పూడికను తొలగిస్తామని హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ హామీ ఇచ్చారు. అలాగే కాలువలో ఆక్రమణలను కూడా తొలగిస్తామన్నారు.

**అశోక్‌నగర్‌లో కాలువను విస్తరిస్తాం..**

అశోక్‌నగర్‌లోంచి హుస్సేన్‌సాగర్ వరద కాలువను అనుసంధానం చేసే నాలాను విస్తరిస్తామని హైడ్రా కమిషనర్ చెప్పారు. భారీ వర్షాలు పడినప్పుడు ఇందిరాపార్కు నుంచి వచ్చే వరద మొత్తం అశోక్‌నగర్ మీద పడుతోందని.. ఇక్కడ ఉన్న కాలువను ఆక్రమించి నిర్మాణం చేయడంతో ఇబ్బంది తలెత్తుతోందని స్థానికులు కమిషనర్‌కు వివరించారు. దీంతో వరద 6 అడుగుల మేర నిలిచిపోయి..ఆఖరుకు హుస్సేన్‌సాగర్ వరద కాలువకు దేవాలయం వద్ద ఉన్న రిటైనింగ్ వాల్ పడిపోయిందని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఆ ప్రాంతాలను పర్యటించిన హైడ్రా కమిషనర్ వెంటనే రిటైనింగ్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవడంతో పాటు.. అశోక్‌నగర్‌లో నాలాను విస్తరించాలని అధికారులను ఆదేశించారు. హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య, డీ.ఎఫ్.వో లు యజ్ఞనారాయణ, గౌతం, ముషీరాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రామానుజుల రెడ్డి, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజినీరు శ్రీనివాస్, తదితరులు హైడ్రా కమిషనర్ పర్యటనలో ఉన్నారు.

# దళితుల అభ్యున్నతికి నేను కట్టుబడి ఉంటా

### మంత్రి వివేక్ వెంకటస్వామి

మొదటి పేజీ తరువాయి

సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టంగా ఉన్నప్పటికీ, దళితుల సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. "మీ సమస్యలను నేను స్వయంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా" అని మంత్రి భరోసా ఇచ్చారు. దళితుల అభ్యున్నతికి తన తండ్రి కాకా వెంకటస్వామి, చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ, "నేను కూడా అదే మార్గంలో నడుస్తూ దళితుల అభివృద్ధికి కట్టుబడి ఉంటా" అని స్పష్టం చేశారు. రైతు బంధు పథకాన్ని అమలు చేస్తున్నప్పుడు దళితుల భూమి సమస్యపై అన్యాయం జరగకూడదని అప్పుడు కూడా తన కుటుంబం అభిప్రాయం వ్యక్తం చేసిందని గుర్తు చేశారు. "దళితుల కోసం నేను ఎల్లప్పుడూ మీతో ఉంటా, మీ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తా" అని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.

# మహబూబ్‌నగర్ రూరల్ పి.ఎస్ దొంగతనం కేసులో నిందితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష

**జై భీమ్ న్యూస్ మహబూబ్ నగర్**




మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్.నే.477/2025 U/s 331(4), 305 బి.ఎన్.ఎస్ కేసులో నిందితుడు అబ్దుల్ ఖాదర్ తండ్రి. హఫీజ్, తాటికొండ గ్రామం, భూత్‌పూర్ మండలం ఇతను దోషిగా తేలి, మహబూబ్‌నగర్ 4వ అదనపు జె. ఎఫ్.సి.ఎం న్యాయస్థానం గౌరవ న్యాయమూర్తి కె.భావనా నిందితునికి 01 సంవత్సరం సాదా కారాగార శిక్షతో పాటు రూ.500/- జరిమానా విధించారు. ఈ కేసులో దర్యాప్తు అధికారి జి.విజయ్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్, మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ కాగా, న్యాయపరమైన వాదనలు ఎస్.ఎన్.విశ్వా రేఖ, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయవంతంగా సమర్పించారు. కేసు విచారణలో సహకరించిన ముదావత్ గోపాల్, పిసి 2187, మహబూబ్‌నగర్ రూరల్ పి.ఎస్. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి, ఐ.పీ.ఎస్ న్యాయస్థానం తీర్పును స్వాగతిస్తూ, న్యాయపరమైన నిబద్ధతతో పనిచేసిన జ్యుడీషియల్ అధికారులను, దర్యాప్తు అధికారులను, పోలీసులు సిబ్బందిని అభినందించారు.

# దేశంలో నీటియాజామన్య లోపం

### ఏటా వరదలు వస్తున్నా కాపాడుకోలేని దుస్థితి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్19(జై భీమ్ న్యూస్):**

వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవడం లేదు. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్ధతలను అవలంబించడం లేదు. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నా నిర్లక్ష్యంతో ప్రజలను బలి చేస్తున్నారు. వరదలతో సామాన్యులు నిండా మునిగినా పాలకుల్లో చలనం రావడం లేదు. దేశంలో జాతీయ జలవిధానం కూడా అమలు కావడం లేదు. ప్రధాని మోడీ నదుల అనుసంధానం గురించి గొప్పలు చెప్పినా పదకొండేళ్లుగా ఆయనకూడా చేసింది శూన్యమనే చెప్పాలి. వరదప్రాంతాల ప్రజలకు పక్కా ఇళ్లు నిర్మించి వారు వరద బారినపడకుండా చేయడం లేదు. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. గతంలో ఎప్పుడూ లేనంతగా దేశంలో జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయా ల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలి వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. అందుకు జాతీయ జలవిధానం కూడా అవసరమని గుర్తించాలి. జలవిధానంతో నదులను దారి మళ్లించగలిగితే నీటి కటకటలు రావు. ఈ యేడు వర్షాలు విపరీతంగా పడడమే గాకుండా వరదలు పొంగి నదులన్నీ ఉప్పొంగు తున్నాయి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి.

# రేవంత్ టార్గెట్ చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

### మళ్లీ సీఎంపై సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, సెప్టెంబర్19(జై భీమ్ న్యూస్):**



కాంగ్రెస్‌లో కొందరు నాయకుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని టార్గెట్ కొన్నిరోజులుగా తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు. తాజాగా స్థానిక సమస్యల పరిష్కారంపై రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ.. రేవంత్ రెడ్డికి చురకలంటించారు. అసెంబ్లీ నియోజకవర్గంలోని స్థానిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూర్చాలంటూ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి చేసిన సూచనను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మెజారిటీ ఎమ్మెల్యేల అభిప్రాయం కూడా ఇదే అని నేను భావిస్తున్నాను. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి నిధులు ఉపయోగపడతాయి. సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, స్థానిక సమస్యల పరిష్కారానికి అవసరమైన మేరకు నిధులు కేటాయించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అన్న వాస్తవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి వ్యవహరించాలి అని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సూచించారు.

# నిరాదరణ కలిగిన బాలలకు విద్య అందించుట అందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్





జై భీమ్ న్యూస్ వరంగల్

వరంగల్లోని ఎనుమాముల ఎన్టీ.ఆర్ నగర్ నందు మండల ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఇతర రాష్ట్రాల నుంచి వరంగల్ కు వలస వచ్చి తల్లిదండ్రులతోపాటు విద్యా వసతులు లేకుండా ఉండి ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన బాలలకు ఈరోజు ఎడ్యుకేషనల్ కిట్ పంపిణీ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్రి నాయక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఆంటీ హ్యూమన్ ట్రాఫిక్కింగ్ యూనిట్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా పోలీసు మరియు ఇతర శాఖల సహకారంతో బడి బయట ఉన్న పిల్లల్ని, బాల కార్మికులు, నిరాదరణ కలిగిన పిల్లల్ని గుర్తించడం, రెస్క్యూ చేయడం జరిగింది అనంతరం వారి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు అయితే పూర్తిస్థాయి పునరావాసం పిల్లలకు జరగాలంటే వారికి విద్య అందించడమే ప్రాథమిక లక్ష్యం అని దానిలో భాగంగానే ఈరోజు ఈ యొక్క పాఠశాలలో బీహార్, ఒరిస్సా ప్రాంతం నుంచి వచ్చిన సుమారు 62 మంది పిల్లల్ని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో అడ్మిట్ చేసి వారికి కావలసిన పూర్తి సహకారాలను అందించడం జరుగుతుంది తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన బాలలతోటి మాట్లాడుతూ జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను పెట్టుకొని దాన్ని సాధించడానికి ప్రయత్నం చేయాలని దాన్ని సాధించడానికి చదువు అనేది ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు పిల్లలందరూ ఒక లక్ష్యం తో చదువుకోవాలని సూచించారు. అదేవిధంగా పిల్లల్ని ఎవరైనా తల్లిదండ్రులు గాని ,వ్యాపారస్తులు గాని పనిలో పెట్టినట్టయితే చట్టరీత్యా వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో వరంగల్ ఈస్టు జోన్ డిప్యూటీ కమిషనర్ పోలీస్ అంకిత్ కుమార్ హాజరై మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటువంటి చొరవ తీసుకోవడం అనేది తెలంగాణ రాష్ట్రంలో ప్రథమం అని దీని కొనసాగింపుగా ఇతర వర్క్ సైట్లల్లో కూడా పిల్లలకందరికీ చదువుకునే లాగున పాఠశాలల్లో ఏర్పాటు చేయాలని దీనికి దిశగా ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సాంఘిక సేవా సంస్థ వరంగల్ సహాయంతో పిల్లలకు ఉచితంగా బ్యాగులు పుస్తకాలు మరియు ఇతర సామాగ్రిని అందజేయడం జరిగింది మరియు ఈ వలస వచ్చిన బాలుల కొరకు ప్రత్యేకంగా డాన్ బాస్కో సహకారంతో ఇద్దరు టీచర్లను ఏర్పాటు చేశారు. వారికి చదువు నేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం నందు మామునుర్ ఏ.సీ.పీ వెంకటేష్ ,ఏనుమాముల ఎస్.హెచ్.ఓ సురేష్ కుమార్, ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్స్పెక్టర్ జె. శ్యాంసుందర్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ వి వసుధ ,ఎఫ్.ఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, డాన్ బాస్కో ఎన్జీ.వో ఫాదర్ కోసి ,సంస్థ కోఆర్డినేటర్లు ఎర్ర శ్రీకాంత్, బత్తుల కరుణ ,ఎం. అజయ్ కుమార్ యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ సిబ్బంది ఎస్.ఐ సుధాకర్, శ్రీనివాస్ ,రామారావు, భాగ్యలక్ష్మి సమయుద్దిన్, పాషా, ఏనుమాముల పి.ఎస్, ఎస్.ఐ లు రాజు, సిబ్బంది, తదితరులతో పాటు పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫార్మసీ కళాశాల కాకతీయ యూనివర్సిటీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



జై భీమ్ న్యూస్ హన్మకొండ

ఈరోజు కే.యూ ఫార్మసీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ జనపరెడ్డి కృష్ణవేణి. ఈ బతుకమ్మ పండుగను ఉద్దేశించి కృష్ణవేణి ప్రిన్సిపాల్ ఆఫ్ ఫార్మసీ కాలేజీ మాట్లాడుతూ బతుకమ్మ యొక్క విశిష్టతను గురించి తెలంగాణ యొక్క సంస్కృతిని సంప్రదాయాలను గురించి ఆచారాల గురించి స్త్రీ యొక్క గౌరవాన్ని తెలియజేస్తూ, ఈ పండుగ చోళరాజు వేములవాడ బృహస్పతి శివలింగాన్ని తంజావూరుకు తరలించడం వలన, తెలంగాణ ప్రజలను కలచి వేసింది, దీనికి నిరసనగా వారు బతుకమ్మ పండుగను సృష్టించారు. ఈ సృజనాత్మకమైన కాలక్రమమైన నిరసననే కాలక్రమేనా తెలంగాణలో పూలను ప్రత్యేకంగా పువ్వులను అత్యంత ప్రజాదారణ పొందిన పండగగా మారింది ,ప్రత్యేకంగా అలంకరణ చేసి పూజించే విధానం పండుగ.ఈ పండుగను 9 రోజుల పండుగగా జరుపుతారు. ఈ పండుగ విధానం ఒకటవ రోజు ఎంగిలి పూల బతుకమ్మ, రెండవ రోజు అటుకుల బతుకమ్మ, మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగవ రోజు నాన్న బియ్యం బతుకమ్మ, 5వ రోజు అట్లా బతుకమ్మ, ఆరవ రోజు అలిగిన బతకమ్మ, ఏడవ రోజు వేపకాయల బతకమ్మ, ఎనిమిదవ రోజు వెన్న ముద్దల బతకమ్మ, తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మగా, దీనిని పెద్ద బతుకమ్మగా జరుపుకోవడం జరుగుతుంది. ఈ రోజుల్లో తెలంగాణ ప్రాంతంలో ఈ బతకమ్మ అనేటువంటిది తరతరాలకు మన సంస్కృతిని తెలియజేయడంలో భాగంగానే ఫార్మసీ కళాశాలలో ఘనంగా ఆచార్య కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. బతుకమ్మ వేడుకల్లో డీన్ ఫ్యాకల్టీ ఫార్మసీ ఆచార్య సమ్మయ్య, సీనియర్ ప్రొఫెసర్ వై. నరసింహ రెడ్డి, కాంట్రాక్ట్ ఆచార్యులు, డాక్టర్ ఉషాకిరణ్ వై. డాక్టర్ సుకన్య, డాక్టర్ ప్రియాంక డాక్టర్ సునీత, డాక్టర్ సుజాత, విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.

## 21న ఇంటింటికి అంబేద్కర్ ప్రచారానికి సంబంధించిన ప్రాథమిక సమావేశం

బీదర్ జిల్లా (కర్ణాటక), జై భీమ్ న్యూస్ :



రాజ్యాంగ నిర్మాత, ప్రజాస్వామ్య పితామహుడు, ప్రపంచ పండితుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన సందేశాన్ని మతపరంగా, రాజకీయంగా, సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా మరియు శాస్త్రీయంగా అర్థం చేసుకోవడానికి మరియు ఆత్మ గౌరవ జీవితాన్ని సృష్టించడానికి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రతి అనుచరుడు మరియు ఆరాధకుడిలో అవగాహన కల్పించడానికి బీదర్ జిల్లాలో ఇంటింటికి అంబేద్కర్ ప్రచారాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. 21-9-2025న ఉదయం 11 గంటలకు, బీదర్ జిల్లాలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనుచరులు మరియు అభిమానులు పర్యాటక కేంద్రం బీదర్‌లో జరగనున్న ప్రాథమిక సమావేశంలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అభ్యర్థించారు, ఇంటింటికి అంబేద్కర్ ప్రచారానికి నాయకత్వం వహించిన మహేష్ గోర్నాల్కర్ వార్తాపత్రికలకు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## భద్రకాళీ అమ్మవారి దర్శనానికి తీన్మార్ మల్లన్న

వరంగల్ జై భీమ్ న్యూస్

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంను శుక్రవారం ఉదయం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, జారతి వెంకటేశ్వర్లు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం తీన్మార్ మల్లన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అర్చకులు మహా దాశీర్వచనం చేసి, అమ్మవారి శేష వస్త్రములు బహూకరించి, ప్రసాదములు అందజేశారు.

శరన్నవరాత్రి ఉత్సవాలకు మంత్రి సురేఖకి ఆహ్వానం..

రాబోయే శ్రీ భద్రకాళీ దేవీ శరన్నవరాత్ర మహోత్సవాలకు విచ్చేయవలసిందిగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖని హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఆలయ ప్రతినిధులు ఆహ్వానించారు. ఆహ్వాన బృందంలో దేవాలయ చైర్మన్ డా. డి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు అనంతుల శ్రీనివాస్, మూగ శ్రీనివాస్, కార్యనిర్వహణాధికారి రామల సునీత, శ్రీ భద్రకాళి శేషు, దేవాలయ సిబ్బంది ఇవ్వాళ వారు అధికారిణికి ఆహ్వాన పత్రిక, అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి, ప్రసాదములు అందజేశారు.



## ప్రకృతిని కూడా దేవుడీలా భావించి పూజిస్తాం




జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

బతుకమ్మ పండుగలో ప్రేరణ, సృజన తాలూకు విలువలు చాటివుండేలా ఉంటాయి", అని కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల అన్నారు. సుబేదారిలోని విశ్వవిద్యాలయ పి.జీ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. నరసింహ చారి ఆధ్వర్యంలో కళాశాలలో ఉద్యోగినులు, విద్యార్థినులు నిర్వహిస్తున్న ముందస్తు బతుకమ్మ ఉత్సవాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "భారతీయ పండుగలన్నీ శాస్త్రీయతను కలిగి ఉంటాయి. ప్రతి పండుగకు తనదైన ప్రత్యేకత ఉంటుంది", అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కే.యూ డిగ్రీ మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫీజు నోటిఫికేషన్ విడుదల

జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

కాకతీయ విశ్వవిద్యాలయ డిగ్రీ మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ పరిక్ష ఫీజు నోటిఫికేషన్ ను పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్, అదనపు పరిక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ ఎం. తిరుమలదేవి, డాక్టర్ పి. వెంకటయ్య సంయుక్తంగా నేడు విడుదల చేసారు, ఎటువంటి అపరాధ రుసుము లేకుండా అక్టోబర్ 15 వరకు, అపరాధ రుసుము రూపాయలు 50/- (యాభై రూపాయలు మాత్రమే) తో అక్టోబర్ 22 వరకు గడువు ఉనట్టు, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ www.kakatiya.ac.in చూడవచ్చు అని, కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు గమనించాలని తెలిపారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

సూర్యాపేట, సెప్టెంబర్19(జై భీమ్ న్యూస్):

ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యాయత్యానికి పాల్పడిన సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధుసూదన్ అనే వ్యక్తి సూర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా గత కొన్నేండ్ల పని చేస్తున్నాడు. అయితే వీరికి రేవంత్ సర్కార్ గత ఐదు నెలల నుంచి జీతాలు చెల్లించడం లేదు. కుటుంబాన్ని పోషించడం భారంగా మారింది. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులు తాళలేక మధుసూదన్ పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేశాడు. పరిస్థితి విషమించడంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తూ, గత 5 నెలలుగా జీతాలు లేవని భిక్షాటన చేస్తూ రోడ్డుపై నిరసన తెలిపారు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు. ఎన్నిసార్లు కలిసి సమస్యలు చెప్పినా తమ ఇబ్బందులు పట్టించుకోవడంలేదని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నమిలే సుమన్ అంతర్జాతీయ సదస్సుకు ఎంపిక

జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్



జనగామ పట్టణంలోని ధర్మకంచ కాలనీలో నివసించే నిరుపేద కుటుంబానికి చెందిన నమిలే ఎల్లయ్య బలమని దంపతుల కుమారుడు నమిలే సుమన్ కు అంతర్జాతీయ స్థాయిలో మరో గొప్ప గౌరవం దక్కింది. ఈ నెల 18 నుంచి 20 వరకు మలేసియాలోని యూనివర్సిటీ టెక్నాలజీ మరాలో జరగనున్న ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సదస్సులో పాల్గొనమని ఆహ్వానం అందుకున్నారు. ఈ సదస్సులో ఆయన "ఎఫెక్ట్ అఫ్ మీతడ్స్ ఆన్ ట్రైబల్ అండ్ నాన్ ట్రైబల్ యూనివర్సిటీ అతలెట్స్ " అనే అంశంపై ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. నమిలే సుమన్, కాకతీయ యూనివర్సిటీలో బి.పి.ఈ.డి, ఎం. పి.ఈ.డి పూర్తి చేసి, అథ్లెటిక్స్ రంగంలో విశేష ప్రతిభ కనబర్చారు. ఈనాడు వారు నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో 2002, 2004 సంవత్సరాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలలో పలు విభాగాలలో గోల్డ్ మెడల్స్ సాధించి తన ప్రతిభను నిరూపించారు. అలాగే 2023%-%24లో ఆయన ఈనాడు లక్ష్య అథ్లెటిక్స్ కోచ్గా పనిచేసి, పురుషులు %-% మహిళలకు సమర్థవంతమైన శిక్షణ అందించి, మెదక్ జిల్లాని రాష్ట్రస్థాయి ఛాంపియన్గా నిలిపారు. ప్రస్తుతం నమిలే సుమన్ కాకతీయ యూనివర్సిటీలో ఎన్.ఐ.టీ ప్రొఫెసర్ పి. రవికుమార్ పర్యవేక్షణలో పరిశోధన కొనసాగిస్తున్నారు. స్థానిక స్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతున్న నమిలే సుమన్ ప్రతిభపై కాకతీయ యూనివర్సిటీ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు ,అథ్లెటిక్స్ సంఘాలు, ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజాస్వామ్యంలో ట్రంప్ లాంటి పాలన పనికిరాదు

### ప్రజలకు సేవ చేయడంలో విల్ పవర్ అవసరం : సీఎం రేవంత్

హైదరాబాద్,సెప్టెంబర్19(జై భీమ్ న్యూస్):



ప్రజాస్వామ్యంలో ఇష్టంవచ్చినట్టు పరిపాలన చేస్తానంటే ఎక్కువరోజులు మనుగడ సాగించలేరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇదే రీతిలో పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఆయనలాగే గత సీఎం పరిపాలన సాగింపు ఇప్పుడు.. అధికారం కోల్పోయారని ఎద్దేవా చేశారు. పరిపాలన చేయాలంటే పొలిటికల్ విల్ చాలా అవసరమన్నారు. తెలంగాణలో సైతం ఒక ట్రంప్ ఉండే వారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఆ తెలంగాణ ట్రంప్‌ను ప్రజలు పక్కన పడేశారంటూ ఎద్దేవా చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రంప్ లాంటి వ్యక్తుల ఆటలు చాలా రోజులు కొనసాగవని జోస్యం చెప్పారు. రాత్రి కలలో అనుకున్నది ట్రంప్ పగలు అమలు చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. డొనాల్డ్ ట్రంప్ ఒక రోజు ప్రధాని మోదీని.. తన మిత్రుడని పేర్కొంటారన్నారు. ఆ వెంటనే భారత్‌పై 50 శాతం టారిఫ్‌లు విధిస్తారంటూ ట్రంప్ వ్యవహార శైలిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ ఎండగట్టారు. భారతీయులకు వీసాలు ఇవ్వకపోతే అమెరికాకే నష్టమని పేర్కొన్నారు.

జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

# అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ





**జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**

**జై భీమ్ న్యూస్ వరంగల్**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని.. బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో అట్రాసిటీ కేసుల పెండింగ్, పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ అంశాలపై చర్చించి కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో భాగంగా జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, గత సమావేశంలో చర్చించి తీసుకొన్న చర్యల గురించి వివరిస్తూ, ప్రస్తుతం 26 కేసు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అట్రాసిటీ అంశాలతో ముడిపడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని అన్నారు. ప్రతీ నెల తప్పనిసరిగా గ్రామాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించే సమావేశానికి తహసీల్దార్, ఎస్హెచ్ఓలు సంబంధిత శాఖల అధికారులు హాజరవ్వాలని కలెక్టర్ అన్నారు. గ్రామల్లో గుడుంబా, గంజాయి అరికట్టుటకు ఎక్సైజ్ అధికారులు శ్రద్ధ పెట్టాలని అన్నారు. కళాజాత బృందాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలను పరిగణలోకి తీసుకుని సమస్యలు పరిష్కార దిశగా కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. ఏ.సీ.పీ శుభం ప్రకాష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకున్నప్పుడు పోలీస్ శాఖ తరపున బాధితులకు తప్పనిసరిగా పూర్తి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాట్లాడుతూ ప్రతినెలా సివిల్ రైట్స్ డే అధికారులు అందరు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని, నల్లబెల్లిలో ఎమ్మార్వో, ఆర్.ఐ ల మధ్య నెలకొన్న అంశంపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, అలాగే ఎస్సీ ఎస్టీలకు మార్నింగ్ బెనిఫిట్స్ త్వరగా వచ్చేలా చూడాలని కోరారు. అందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమీక్ష లో జి.డబ్ల్యూ. ఎం.సీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీ.ఈ.వో రాం రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య , సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మురళి , డీ.ఈ.ఓ రంగయ్య నాయుడు, డిడబ్ల్యుఓ రాజమణి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి , ఉమారాణి, ఏ.సీ.పీ లు రవీందర్, వెంకటేష్ ఎస్.హెచ్.వోలు విజిలెన్సు, మానిటరింగ్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్, చిన్న స్వామి, యాదగిరి, మహేందర్, విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ప్రత్యేక పునర్విమర్శన ప్రణాళిక ప్రకారం జరగాలి

**సీఈఓ సుదర్శన్ రెడ్డి**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి శుక్రవారం ఎన్నికల సంఘం కార్యాలయం నుండి అదనపు సీఈఓ లోకేష్ కుమార్ తో కలిసి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం ఓటరు జాబితాపై స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) చేపట్టాలని ఆదేశించారు.

**ఎస్.ఐ.ఆర్ నిర్వహణకు ముందు..**

ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటాను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటాతో పోల్చి పరిశీలించాలని సూచించారు. ఈ రెండు జాబితాల్లో కామన్‌గా ఉన్న పేర్లు మినహా, 2002 తర్వాత కొత్తగా నమోదైన ఓటర్ల వివరాలను మరోసారి క్షేత్ర స్థాయిలో ధృవీకరించాల్సి ఉంటుందని తెలిపారు. బూత్ స్థాయి సిబ్బందికి మాస్టర్ ట్రైనర్లు సంపూర్ణ అవగాహన కల్పించాలని చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం సూచన మేరకు ఇప్పటికే బీహార్, మహారాష్ట్రలో ఎస్.ఐ.ఆర్ అమలు జరిగిందని గుర్తు చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారు, బి.ఎల్.ఓ, సూపర్‌వైజర్లతో సమావేశాలు నిర్వహించి రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి హనుమకొండ, పరకాల ఆర్డీఓలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసితులైన అప్పలరావుపేట, ఏనుగల్లు గ్రామ రైతులతో ఆర్బిట్రైషన్. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**జై భీమ్ న్యూస్ వరంగల్**





జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన శుక్రవారం గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన నెక్కొండ మండలంలో అప్పలరావుపేట, పర్వతగిరి మండలంలోని ఏనుగులు గ్రామాల రైతులతో ఆర్బిట్రేషన్ నిర్వహించడమైనది. భూములు కోల్పోయిన రైతులకు అవార్డ్ పాస్ చేసేందుకు ఈ ఆర్బిట్రేషన్ నిర్వహించడమైనది. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి,ఆర్డీఓలు ఉమారాణి,సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్లు రాజ్ కుమార్, వెంకటస్వామి కలెక్టరేట్ ఏవో విశ్వ ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

యూత్ ఫర్ సేవా, వరంగల్ చాప్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జులైవాడ విద్యార్థులకు శుక్రవారం స్కూల్ బ్యాగులు, జామెంట్రీ బాక్సులు, పెద్దబాలశిక్ష పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా వరంగల్ చాప్టర్ కోఆర్డినేటర్ మల్లికార్జున్ పాల్గొన్నారు. దాత మంజుల స్వయంగా ఈ సేవా కార్యక్రమానికి సహకరించారు. యూత్ ఫర్ సేవా వాలంటీర్ చొక్కా రాకేష్ సహకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రోత్సాహకరమైన సూచనలు అందించారు. ప్రత్యేకంగా పాఠశాల విద్యార్థులు కొత్త బ్యాగులు, జామెంట్రీ బాక్సులు, పుస్తకాలు అందుకుని సంతోషం వ్యక్తం చేస్తూ, యూత్ ఫర్ సేవా సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## స్కూళ్ల సెలవుల్లో మార్పులు

### 22 నుంచి అక్టోబర్ 2 వరకు సెలవులు

**అమరావతి, సెప్టెంబర్19(జై భీమ్ న్యూస్):**

స్కూళ్లకు దసరా సెలవుల తేదీల్లో మార్పు చోటు చేసుకుంది. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు సెలవులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ మేరకు ఒక ట్వీట్ చేశారు. పాఠశాలలకు దసరా సెలవులు ఈ నెల 22వ తేదీ నుంచి ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరుతున్నారని తన దృష్టికి వచ్చిందని మంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో.. వారి కోరిక మేరకు విద్యా శాఖ అధికారులతో చర్చించి సెలవులపై నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దీని ప్రకారం.. దసరా పండుగకు సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు సెలవులు ఇవ్వాలని నిర్ణయించామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ప్రభుత్వం తాజా నిర్ణయంతో దసరా పండుగకు 12 రోజులు రానున్నాయి. కాగా, అంతకు ముందు స్కూళ్లకు దసరా పండుగ సెలవులను సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు మొత్తం 9 రోజులు ప్రకటించారు. అయితే, దీనిపై పునరాలోచించాలని ఉపాధ్యాయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి.. మరో 3 రోజులు పెంచుతూ 9 రోజుల సెలవులను కాస్తా 12 రోజులుగా ప్రకటించింది.

## మహిళా సాధికారతకు ప్రతీక బతుకమ్మ పండుగ : ఎంపీ కడియం కావ్య





**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కే.యూ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ మహిళా సాధికారతకు నిదర్శనం. ఇది తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబం" అని పేర్కొన్నారు. కళాశాలను తొలిసారిగా సందర్శించిన ఆమెకు ప్రిన్సిపాల్ డా. కె.భిక్షాలు ఘనంగా స్వాగతం పలికారు. అధ్యాపకులు, విద్యార్థులు కూడ కలిసి ఘనంగా స్వాగతం అందించారు. అనంతరం ఎంపీ కళాశాల టీచింగ్ స్టాఫ్ తో సమావేశమయ్యారు. కళాశాల సమస్యలు, అవసరాలపై ప్రిన్సిపాల్ డా.భిక్షాలు వివరించారు. అందుకు స్పందించిన కడియం కావ్య, అవసరమైన నిధుల సమీకరణలో తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మహిళల హాస్టల్ సమస్యలు, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ విధానంలోకి మార్చే అంశాలు, ఇతర పరిపాలనా సమస్యలపై కూడా ఆమె దృష్టి సారించారు. వాటి పరిష్కారానికి అన్ని విధాలా సహకరిస్తానని తెలిపారు. పండుగ సందర్భంగా విద్యార్థినులతో కలిసి సంప్రదాయ బతుకమ్మలు ఆడుతూ, లయబద్ధంగా పాల్గొన్నారు. తెలంగాణ ప్రజల గుర్తింపుగా బతుకమ్మను అభివర్ణిస్తూ, ఇది మహిళా సాధికారతకు నిదర్శనం అని కొనియాడారు. రాణి రుద్రమ, సమ్మక్క-సారలమ్మల ధైర్య సాహసాలను స్మరించుతూ, "ఇది మన సంస్కృతికి అద్దం పట్టే పండుగ" అని అన్నారు. వేడుకల్లో కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల, దూర విద్యా సంచాలకులు ఆచార్య బి. సురేష్ లాల్, సీ.డీ.సీ డీన్ ఆచార్య వరలక్ష్మి, డా. కె.అయిలయ్య, డా. వేణుగోపాల్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు వెంకటేష్, కిరణ్, వీణ, జోష్ణ, శ్రీవిద్య, సహాయ రిజిస్ట్రార్ రామా వెంకటేశ్వర్లు, బానోత్ వీరయ్య నాయక్, విద్యార్థులు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కే.యూ క్యాంపస్ లో ముందస్తు బతుకమ్మ పండుగలు ఫార్మసీ, జియాలజి, ఫిజిక్స్, హ్యూమానిటీస్ బిల్డింగ్ తో పాటు పలు విభాగాలో అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## అంబాల ప్రభుత్వ పాఠశాలలో రాజగోపాల్‌కు ఘన సన్మానం




**హన్మకొండ జిల్లా (కమలాపూర్) జై భీమ్ న్యూస్**

అంబాల గ్రామం ప్రాథమిక పాఠశాలలో అనేక సంవత్సరాలు విద్యార్థులకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయుడు రాజగోపాల్, క్రమశిక్షణతో, అంకితభావంతో, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేసినందుకు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా, శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంబాలా ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయులు రోజారమణి ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం జరిగింది.

**ఉపాధ్యాయ సేవలో రాజగోపాల్ అమోఘం...**

విద్యార్థుల్లో అనుభవాధారిత అభ్యాస పద్ధతులు (ఆక్టివిటీ బేస్డ్ లెర్నింగ్) ప్రవేశపెట్టడం. పాఠశాల హాజరు శాతం పెంపు కోసం తల్లిదండ్రులను ప్రోత్సహించడం. పాఠశాలలో పచ్చదనం, పుస్తక పఠనం వంటి కార్యక్రమాలను ప్రారంభించడం. విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలులో పాల్గొనడానికి ప్రోత్సహించి బహుమతులు అందేలా చేయడం. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, సామాజిక చైతన్యం పెంపొందించడానికి కృషి చేయడం. ఉపాధ్యాయులు రాజగోపాల్ ని పుష్పహారాలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందనలు తెలిపారు. పదోన్నతితో అంబాల విద్యా వాతావరణానికి కొత్త ప్రేరణ లభించిందని పాల్గొన్నవారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయిలేని నరసింహారెడ్డి, శ్రీనివాస చార్య, సంపత్, భారతి, రజిత, అంజుమ్, శ్రీలత, చంద్రకళ, లక్ష్మి, సరస్వతి, రహమత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద






**జై భీమ్ న్యూస్ వరంగల్**

ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శుక్రవారం ఏరిక్షన్ టిపిఏ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో ఇంటిగ్రో హాస్పిటల్ హైదరాబాదు, ప్రమోద హాస్పిటల్, హన్మకొండ సౌజన్యంతో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ఫ్ వరంగల్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందరికి మరియు వారి కుటుంబ సభ్యులకు ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య శిబిరానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరై క్యాంప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది అందరు ఈ క్యాంపును సద్వినియోగ పరుచుకొని ఆరోగ్య నియమాలను పాటిస్తూ కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కూడా జాగ్రత్త గా చూసుకోవాలని, ఆరోగ్యవంతమైన జీవితాని గడపాలని అప్పుడే సిబ్బంది అందరు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసి క్రమంలో సిబ్బంది ముఖ్యపాత్ర వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్డియాలజీ, యురాలజి, వస్కులర్ సర్జరీ జనరల్ మెడిసిన్, ఈసిజి, ఆర్బిఎస్, బిపి, 2డి ఇకో వంటి పరిక్షలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రామిరెడ్డి, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, వివిధ హాస్పటల్ కు చెందిన డాక్టర్లు సందీప్, లిల్లీ, విష్ణు వర్ధన్ పవన్ సెర్ఫ్ సిబ్బంది, డిపిఎంలు, ఏపీ ఎంలు, సిసి లు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో ఏసిపి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు

**సిఐ విజయకుమార్, రూరల్ సీఐ నర్సయ్య, డిఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్ సహా భారీ సిబ్బంది హాజరు**

**మూడు ఎక్సైజ్ కేసులు మూడు గుట్కా కేసులు 13 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు**




**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో పోలీసులు శుక్రవారం సాయంత్రం నాకాబంది నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు జరిపిన విస్తృత తనిఖీల్లో వాహనాల తనిఖీ నిషేధిత గుట్కా అమ్మకాలు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఆరు బయట మద్యం సేవించడం లాంటి ఘటనలపై స్పందించి కేసులు నమోదు చేశారు. షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో స్థానిక చటాన్ పల్లి, రైల్వే గేట్, అదేవిధంగా బస్టాండ్ వద్ద భారీ సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేయడంతో పాటు వారి వివరాలను సేకరించారు. అదేవిధంగా మూడు ఎక్సైజ్ కేసులు మూడు గుట్కా కేసులు మరియు 13 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నాలుగు ఆరుబయట మద్యం సేవించడం ఇలాంటి కేసులను ఈ సందర్భంగా నమోదు చేసినట్లు పట్టణ సీఐ విజయ్ కుమార్ మీడియాకు తెలిపారు. ఈ తనిఖీల్లో సిఐ విజయకుమార్, రూరల్ సీఐ నర్సయ్య, డిఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్ సహా ఎస్సైలు, ఏఎస్ఐలు, భారీ సిబ్బంది హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఏసిపి లక్ష్మీనారాయణ మీడియాతో మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సైబరాబాద్ కమిషనర్, శంషాబాద్ డిసిపి అధికారుల ఆదేశాలతో నాకు ఆ పంది నిర్వహించినట్లు తెలిపారు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని ఈ సందర్భంగా తెలియజేశారు..

# కరీమాబాదు ప్రభుత్వ పాఠశాలలో నేషనల్ కన్స్యూమర్ రైట్స్, ఐహెచ్ఆర్ఓ కమిటీ పరిశీలన





**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ నగరంలోని కరీమాబాదు ప్రభుత్వ పాఠశాలను నేషనల్ కన్స్యూమర్ రైట్స్, ఐ హెచ్ఆర్ఓ కమిటీ సభ్యులు సోమవారం సందర్శించారు. పత్రికల ద్వారా వెలుగులోకి వచ్చిన ఆరోపణలపై, హెడ్మాస్టర్–ఉపాధ్యాయుల సమక్షంలో విచారణ జరిపి అనేక అవకతవకలు వాస్తవమని తేల్చారు.

**కమిటీ గుర్తించిన సమస్యలు...**

అధిక విద్యార్థులు: పదవ తరగతి విద్యార్థులను రెండు సెక్షన్లుగా విభజించినా, ఒక్కో సెక్షన్‌లో 70 మందికి పైగా ఉండటం వల్ల బోధనలో ఇబ్బందులు. ప్రభుత్వ నిబంధన ప్రకారం 40 మందికి మించి ఒక సెక్షన్ ఉండరాదని గుర్తుచేశారు. ఉపాధ్యాయులు, గదులు అందుబాటులో ఉన్నప్పటికీ మూడు సెక్షన్లు ఏర్పాటు చేయకపోవడాన్ని నిర్లక్ష్యంగా అభివర్ణించారు. వాటర్ ప్యూరిఫై ట్యాంకు దాతల సహకారంతో ఏర్పాటుచేసినా, నెలల తరబడి తాళం వేసి వాడకపోవడాన్ని కమిటీ తీవ్రంగా విమర్శించింది.

**విద్యార్థులపై భయం..**

ఇద్దరు టీచర్లు విద్యార్థుల వీడియోలు రహస్యంగా తీసి బెదిరించడం,

హెడ్మాస్టర్ అంగీకరించడం.. విద్యార్థుల్లో భయం కలిగించే పరిస్థితి.

స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హెడ్మాస్టర్ %–% "మీ మార్కులు మా చేతిలోనే ఉన్నాయి" అంటూ బెదిరించారని కమిటీ ప్రస్తావించింది. సౌకర్యాల లోపం: 400 మందికి పైగా విద్యార్థులకు కేవలం 3 టాయిలెట్లు మాత్రమే ఉండడం. ముఖ్యంగా విద్యార్థినులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మొబైల్ టాయిలెట్ల ఏర్పాటులో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడాన్ని నిర్లక్ష్యంగా అభివర్ణించారు. పారిశుద్ధ కార్మికులకు షోకాస్ నోటీసులు జారీ చేయడం హెడ్మాస్టర్ విచిత్ర ప్రవర్తనగా పేర్కొన్నారు.

**ఆగ్రహం వ్యక్తం చేసిన కమిటీ..**

రహస్య చిత్రీకరణ నేరమని, సంబంధిత టీచర్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా న్యాయ సేవా సంస్థ జడ్జి ఇటీవల హెచ్చరికలు చేసినా మార్పు రాకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు.

**కమిటీ విజ్ఞప్తి..**

హెడ్మాస్టర్, సంబంధిత ఉపాధ్యాయులపై కఠిన శాఖాపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని, అప్పుడు మాత్రమే విద్యార్థుల శ్రేయస్సు కాపాడబడుతుందని కమిటీ సభ్యులు స్పష్టం చేశారు.

# మహిళా హక్కులపై పోరాటానికి సిద్ధం

**మహిళా హక్కుల కోసం ఉద్యమం తప్పనిసరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. దీప**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వెస్ట్ మండల 2వ మహాసభలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. దీప మాట్లాడుతూ... పాలకవర్గాలు మహిళల కోసం సంక్షేమ పథకాలు ప్రకటిస్తున్నప్పటికీ ఆచరణలో మాత్రం శూన్యం అని విమర్శించారు. మహిళలపై, బాలలపై జరుగుతున్న అత్యాచారాలపై చర్యలు తీసుకోకుండా పాలకులు నిర్లక్ష్యం చూపుతున్నారని మండిపడ్డారు.

**ఐద్వా పిలుపు మేరకు...**

సమాజాన్ని చైతన్యపరిచే దిశగా మహిళా సంఘం పోరాటం కొనసాగించాలి. బాధితులకు న్యాయం జరిగేంతవరకు వెనక్కి తగ్గరాదు. మహిళలపై అత్యాచారాలను మతరంగు కప్పి ఉంచే సంస్కృతిని ఖండించారు. శ్రామిక మహిళల శ్రమదోపిడీని ప్రభుత్వం ప్రోత్సహించడం దురదృష్టకరం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పని ప్రదేశాల్లో భద్రత, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. హనుమకొండ వెస్ట్ మండల ఐద్వా నూతన కమిటీ 17 మందితో ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షురాలుగా కె. రాధిక, ప్రధాన కార్యదర్శిగా ఎం. ఉమా, ఉపాధ్యక్షులుగా జే. అరుణ, జి. స్వప్న, ఎం. శృతి, సహాయ కార్యదర్శులుగా ఎం. మంజుల, జి. మానసలు మహిళా చైతన్యంపైనే సమాజ అభివృద్ధి ఆధారపడి ఉంటుందని, ప్రతి మహిళా ఐద్వా పిలుపుతో ముందుకు రావాలని ఎం. ఉమా (వెస్ట్ మండల కార్యదర్శి) పిలుపునిచ్చారు.

# నిబంధనల మేరకు అర్హాత ఉన్న భూభారతి దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలిలిహనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో భూభారతి దరఖాస్తులు, ప్రభుత్వ భూములపై ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమీక్షా సమావేశం**



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ : భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులను నిర్వహించగా నిబంధనలను అనుసరించి ఆమోదయోగ్యమైన అన్ని దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూభారతి దరఖాస్తులు, ఇప్పటివరకు పరిష్కరించిన వాటి సంఖ్య, ఇంకా పరిష్కారమయ్యే దరఖాస్తులు, 22( ఏ) కిందకు వచ్చే భూములు, సాదా బైనామా, ఫారెస్ట్ భూములు, శిఖం, అసైన్డ్ భూములు, తదితర రెవెన్యూ అంశాలపై హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో మండలాల వారీగా భూభారతి దరఖాస్తులు, పరిష్కరించిన దరఖాస్తులు, ప్రభుత్వ భూములకు సంబంధించిన వివరాలను, సాదా బైనామా దరఖాస్తుల గురించి తహసీల్దార్లు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహబరీష్ మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. జిల్లాలోని మండలాల పరిధిలో ఉన్న ప్రభుత్వ, చెరువు శిఖం, అసైన్డ్, తదితర ప్రభుత్వ భూముల వివరాలను అందజేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, తహసీల్దారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలకు ఏర్పాట్లను త్వరగా సిద్ధం చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**ఈనెల 21వ తేదీన వెయ్యి స్తంభాల దేవాలయం వద్ద బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలు-హాజరు కానున్న మంత్రులు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకల ఏర్పాట్లు, నిర్వహణపై మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ , జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన హనుమకొండలోని చారిత్రక దేవాలయమైన వేయి స్తంభాల ఆలయం వద్ద రాష్ట్రస్థాయి బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. విద్యుత్తు లైట్లు, సౌండ్ సిస్టం, తాగునీరు, పోలీస్ బందోబస్తు, పారిశుద్ధ్య నిర్వహణ, తదితర అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. ప్రారంభోత్సవ వేడుకలకు రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు పాల్గొననున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## మానవ శాస్త్ర భవనంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కాకతీయ విశ్వవిద్యాలయం మానవీయ శాస్త్ర భవనాల సముదాయాల్లో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ తరుపున జరిగిన ప్రారంభ సమావేశంలో బతుకమ్మ అంటే తెలంగాణ భౌగోళిక సరిహద్దులు కాదు అది మన సంస్కృతి, మన భాష, మన బతుకుబాట. ఆ బతుకుబాటకు రంగులు అద్దే పండుగే బతుకమ్మ. ప్రతి అశ్వయుజ మాసం రాగానే తెలంగాణ ఆడబిడ్డల గుండెల్లో ఒక ప్రత్యేక కిలకిల. పూల పొదల నుండి ఎంచుకొని తెచ్చిన గుమ్మడిపూలు, గడ్డిపూలు, తుమ్మపూలు ఒకే వలయంలో చేరి సజీవ బతుకమ్మగా మారుతాయాని తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్.మామిడి లింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్చార్జి రిజిస్ట్రర్, పరీక్షల నియంత్రణ అధికారి కట్ల రాజేందర్, విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ తాళ్లపల్లి మనోహర్, వైస్ ప్రిన్సిపల్ మమత, తెలుగు శాఖ పాఠ్య ప్రణాళిక సంఘం అధ్యక్షులు పాలకమండలి సభ్యులు చిర్ర రాజు, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు, పొలిటికల్ సైన్స్ శాఖ అధ్యక్షులు సంకినేని వెంకటయ్య, చరిత్ర విభాగ అధ్యక్షులు రాజ్ కుమార్, తెలుగు శాఖ అధ్యాపకులు కర్రె సదాశివ్, డా. బానోతు స్వామి, మానవీయ శాస్త్ర భవనంలో ఉన్న అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, పి.జి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐనవోలులో నందీశ్వరుడికి అభిషేకం



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి క్షేత్రంలో శుక్రవారం సాయంత్రం రాతి నందీశ్వరుడి ప్రదోషకాల పూజలు, అభిషేకాలను ఆలయ వేదపండితులు నిర్వహించారు. బహుళ త్రయోదశి మహా ప్రదోషం పురష్కరించుకొని ప్రధాన ఆలయంలోని శ్రీ నందీశ్వర స్వామికి పంచామృతాలతో అభిషేకం చేశారు.ఏక కాలంలో శ్రీ స్వామి వారికి నందీశ్వరునికి హారతి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి కందుల సుధాకర్, ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, చైర్మన్ కమ్మగాని ప్రభాకర్ గౌడ్,ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ,విక్రాంత్ వినాయక్ జోషి, అర్చకులు నందనం భాను ప్రసాద్,నందనం మధుశర్మ భక్తులు అర్చక సిబ్బంది ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఫ్రీ మార్కెట్ అభూత కల్పన

**ఆంక్షలు విధించుకుంటేనే పురోగతి**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్19(జై భీమ్ న్యూస్):**

ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. యూరియా కొరతతో రైతులు ఎంతగా ఇబ్బందులు పడుతున్నారో చూస్తున్నాం. ఇదంతాదూరదృష్టి లోపంగానే చూడాలి. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడి ముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణమిదేనని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ప్రజలంతా మళ్లీ ఉపాధి వదులకుని గ్రామాలకు తరలారని, వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. తెలంగాణలో ఇలాంటి యూనిట్లు పెట్టేవారిని ప్రోత్సహిం చాలని ప్రభుత్వం నిర్ణయించింది. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమిా సారం తగ్గుతోంది. ఏ పంట పండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు.

# అమెజాన్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ చేతన్ కృష్ణతో సమావేశం

**జై భీమ్ న్యూస్, న్యూఢిల్లీ**

తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహకరంగా అమెజాన్ ఇండియా సంస్థ మూడు ప్రధాన కార్యక్రమాలను ప్రకటించింది. రాష్ట్రంలో కార్యకలాపాలను విస్తరించడంతో పాటు, వివిధ వర్గాలకు మద్దతు ఇవ్వడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను అమలు చేయనుంది. న్యూఢిల్లీలో పీ.ఏ.ఎఫ్.ఐ (పి.ఏ.ఎఫ్. ఐ) వార్షిక సదస్సులో ప్రసంగించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు ప్రముఖ కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. తెలంగాణలో కొత్త పెట్టుబడులను అన్వేషించడంతో పాటు ఇప్పటికే ఉన్న కార్యకలాపాలను విస్తరించాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అమెజాన్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ (పబ్లిక్ పాలసీ) చేతన్ కృష్ణ తో సమావేశం నిర్వహించారు. అమెరికా వెలుపల అమెజాన్‌కు అతిపెద్ద గ్లోబల్ కేంద్రాలలో తెలంగాణ ఒకటిగా ఉందని గుర్తు చేస్తూ, రాష్ట్రంతో తన నిబద్ధతను తిరిగి నొక్కిచెప్పింది.

**అమెజాన్ ప్రకటించిన మూడు కార్యక్రమాలు:**

ఎస్.ఎం.ఈ ఎగుమతిదారులకు మద్దతు: గ్లోబల్ ప్లాట్‌ఫామ్ ద్వారా తెలంగాణలోని చిన్న, మధ్య తరహా వ్యాపార విక్రేతలను ప్రోత్సహిస్తుంది. దీని ద్వారా ఎగుమతులు పెరుగుదల, వ్యాపార విస్తరణకు అవకాశం లభిస్తుంది.

మహిళా పారిశ్రామికవేత్తల సాధికారత: అమెజాన్ సంస్థ కళాకార్ (కళాకార్) కార్యక్రమం ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలు తమ ఉత్పత్తులను ప్రదర్శించి విక్రయించడానికి అవకాశాలు కల్పిస్తుంది. ఇది మహిళా సాధికారతకు, ఆర్థిక పురోగతికి దోహదం చేస్తుంది.

గిగ్ వర్కర్ల సంక్షేమం: తెలంగాణ ప్రభుత్వంతో కలిసి అమెజాన్ సంస్థ హైదరాబాద్‌లో 100 విశ్రాంతి కేంద్రాలను ఏర్పాటు చేయనుంది. వీటిలో అన్ని ప్లాట్‌ఫామ్‌ల గిగ్ వర్కర్లకు పార్కింగ్, మొబైల్ ఛార్జింగ్ స్టేషన్లు, ఎయిర్ కండిషన్డ్ విశ్రాంతి గదులు వంటి సౌకర్యాలు కల్పిస్తారు.



## కావాలనే నా దుష్ప్రచారం : రాజగోపాల్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్19(జై భీమ్ న్యూస్):**

కొందరు కావాలనే పని కట్టుకుని నాపై దుష్ప్రచారం చేస్తున్నారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి ప్రచారాలను ఎవరూ నమ్మొద్దని, ఒకవేళ ఏ నిర్ణయమైనా తీసుకుంటే వెంటనే చెప్పే ధైర్యం తనకు ఉందని చెప్పారు. తాను ఎలాంటి రాజకీయ నిర్ణయం తీసుకోవడం లేదని, కొందరు కావాలనే తన ప్రతిష్టను దెబ్బతీయడానికి దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ఒక సామాజిక కార్యక్రమంలో పాల్గొనడానికి ఏపీలోని గుంటూరు వెళ్లిన ఆయన, శుక్రవారం ఉదయం విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తాను ఇక్కడికి బయలుదేరినప్పటి నుంచి రాజకీయంగా తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నేను నిన్ననే మీడియా ముందు క్లారిటీ ఇచ్చాను. కొంతమంది కావాలని నా ప్రతిష్టను దెబ్బతీయడానికి దుష్ప్రచారం చేస్తున్నారు. వాటిని ఎవరూ నమ్మొద్దు. తాను ఎలాంటి రాజకీయ నిర్ణయం తీసుకోవడం లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదలకు అండగా ఉండే కార్యక్రమాలు చేపడుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి ఉండాలని, ఇరు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండి అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని అమ్మవారిని ప్రార్థించానని చెప్పారు.

## వేధింపులు తట్టుకోలేక భర్తపై భార్య దాడి

**చికిత్స పొందుతూ మృతి**

**హైదరాబాద్,సెప్టెంబర్19(జై భీమ్ న్యూస్):**

క్షణికావేశంతో భార్యభర్తల మధ్య జరిగిన గొడవలతో దాడులు చేసుకోవడంతో ప్రాణాలు వదులుతున్నారు. ఈనేపథ్యంలో నగరంలోని కోకాపేట్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. భర్తపై భార్య కూరగాయల కత్తితో దాడి చేసి చంపేసింది. బతకుతెరువు కోసం కోసం దంపతులు కృష్ణ జ్యోతి బోరా, భరత్ బోరా అస్సాం నుంచి హైదరాబాద్‌కు వచ్చారు. కొకాపేట్‌లో కార్మికులుగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే కొంతకాలంగా భార్య కృష్ణ జ్యోతిని భర్త వేధింపులకు గురిచేస్తూ ఉన్నాడు. ఇదే క్రమంలో గత అర్ధరాత్రి కూడా చిన్న విషయానికి భార్యాభర్తలు వాగ్వాదానికి దిగారు. చివరకు భర్త వేధింపులు తాళలేక విచక్షణ కోల్పోయిన భార్య.. అతడిపై కత్తితో దాడి చేసింది. దీంతో అతడు అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. భరత్ కేకలు విన్న స్థానికులు లోపలికి వచ్చి చూడగా భర్త రక్తపుమడుగులో పడి ఉన్నాడు. వెంటనే భరత్‌ను హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా... చికిత్స పొందుతూ మృతిచెందాడు. విషయం తెలిసిన వెంటనే నార్సింగ్ పోలీసులు అక్కడకు చేరుకుని నిందితురాలిని అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రభుత్వరంగ సంస్థల అమ్మకంతో దెబ్బ

**ఉపాధిరంగాలపై తీవ్ర ప్రభావం**

**ముంబై, సెప్టెంబర్19(జై భీమ్ న్యూస్):**

ఇప్పట్లో మన ఆర్థిక వ్యవస్థ పుంజుకునేలా కానరావడం లేదు. ప్రధానంగా నిరుద్యోగ సమస్య తీవ్రం అవుతున్నా... అందుకు తగగిన చర్యలు తీసుకోవడం లేదు. దీనికితోడు ప్రభుత్వం రంగ సంస్థలను అప్పనంగా అమ్మేయడంతో ఈ సమసయమరితం తీవ్రం కాబోతున్నదన్న భయాలు వస్తున్నాయి. అయినా మోడీ ప్రభుత్వం ఎక్కడా తగ్గడం లేదు. దీంతో కార్పోరేట్లు మరింత బలపడుతున్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ..ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సిన ఆలోచన చేయడం లేదు. ఇప్పటికే రెండుకోట్ల మందికి ఉపాధి గల్లంతయ్యిందన్న వార్తలు వస్తున్నా అది అంతకుమించి ఉంటుందని అంటున్నారు. కరోనాకు ముందే మన ఆర్థిక వ్యవస్థ అంతంత మాత్రంగా ఉంది. వస్తూత్పత్తి పెరిగినా.. ధరల పోటు తప్పలేదు. నిత్యావసర ధరలు విపరీతంగా పెరగడంతో జీవన శైలిపై తీవ్ర ప్రభావం చూపు తోంది. దేశంలో ఆటోమొబైల్ రంగ క్షీణత అన్నది నిరుద్యోగాన్ని పెంచే చర్యగా చూడాల్సి ఉంది. కంపెనీలు అమ్మకాలు లేకుండా మూతపడితే నష్టమని గుర్తుంచుకోవాలన్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధిరేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరమని తెలిపారు. విద్యుత్తు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల రంగాల సమస్యలు సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ప్రైవేటు పెట్టుబడులు పెరిగేందుకు సరికొత్త సంస్కరణలు అవసరమని తెలిపారు. ప్రైవేటురంగ విశ్లేషకుల నుంచి వృద్ధిరేటు అంచనాలు వేర్వేరుగా ఉంటున్నాయని, వీటిల్లో చాలావరకు ప్రభుత్వ అంచనాల కంటే తక్కువగా ఉంటున్నాయని అప్పట్లో పదేపదే ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామరాజన్ గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని, పరిష్కారానికి నూతన సంస్కరణలు అవసరమని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్వ గవర్నర్ రఘురామ్ రాజన్ అప్పట్లో చేసిన హెచ్చరికలు పట్టించుకోలేదు. మొత్తం మీద ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని అన్నారు. వివిధ రంగాలు ఇబ్బంది పడుతున్నా, వాహన రంగం మాత్రం రెండు దశాబ్దాల్లోనే ఎన్నడూ లేనంత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సంగతి విదితమే. వాహన, అనుబంధ రంగాల్లో వేలసంఖ్యలో ఉద్యోగాలు తొలగిస్తున్నారని, స్థిరాస్తి రంగంలో అమ్ముడుకాకుండా నిర్మాణాలు భారీగా మిగిలిపోతున్నాయని, ఎఫ్‌ఎంసీజీ రంగంలో విక్రయాలు తగ్గుతున్నాయనే ఆందోళనలు పెరుగుతున్నాయి. ఆయా రంగాల నుంచి ఉద్దీపనల కోసం విజ్ఞప్తులు అధికమవుతున్నాయని రాజన్ గుర్తు చేశారు. ప్రస్తుతం కంటే వృద్ధిరేటును మరో 2–3 శాతం పెంచాలంటే, ఏ విధంగా దేశాన్ని ముందుకు నడిపించాలనే విషయంపై అవగాహన ఉండాలి. విద్యుత్తు, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో సత్వరం సమస్యలు పరిష్కరించాలి. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు వచ్చేలా దీర్ఘకాలిక దృక్పథం కలిగిన సంస్కరణలూ కావాలి. ప్రోత్సాహకాలు, ఉద్దీపనలు తాత్కాలికంగా మాత్రమే ఉపకరిస్తాయి. జీడీపీని మనం ఎలా గణిస్తున్నామో, స్వతంత్ర నిపుణుల పర్యవేక్షణ ఉండాలని విశదీకరిం చారు. గత ఆర్థిక సంక్షోభంతో పోలిస్తే, ప్రస్తుతం అంతర్జాతీయంగా బ్యాంకుల స్థితి బాగానే ఉందని రాజన్ తెలిపారు. 2008లో పరపతి విధానం కీలకమైంది. ఇప్పుడు మెరుగైన విధానం కాదు, ప్రత్యేక విధానం కావాలి. మరో భారీ ఆర్థిక సంక్షోభం వస్తుందని భావించడం లేదని అయితే మన జాగ్రత్తలో మనం ఉండాల్సి ఉంది. వాటిని గమనంలోకి తీసుకుని ముందుకు సాగాల్సిన సమయమిదని ఆర్థిక వేత్తలు సూచిస్తున్నారు. ఇప్పటికే బ్యాంకుల తీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది.

# అరచేతిలో వైకుంఠం చూపించి.. ఇప్పుడు చుక్కలు చూపిస్తున్నారు

**మళ్లీ కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుతారు**
**అభివృద్ధి అంటే బీఆర్ఎస్ :మాజీ మంత్రి కేటీఆర్**

**హైదరాబాద్,సెప్టెంబర్19(జై భీమ్ న్యూస్):**

అరచేతిలో వైకుంఠం చూపించి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చుక్కలు చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాదులో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న లక్ష మందికి గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. లక్ష మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించింది నిజం కాదా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని ఒక్కో నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. పక్క బస్తీలోకి వచ్చిన బుల్డోజర్ కచ్చితంగా రేపు మీ ఇంటి ముందు కూడా వస్తుందని పేర్కొన్నారు. పేదవాడి కడుపు కొడుతున్న ఈ ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పాలి అని కేటీఆర్ సూచించారు. ముఖ్యమంత్రి అన్న తిరుపతి రెడ్డి దుర్గం చెరువుల ఇల్లు కడితే హైడ్రా బుల్డోజర్ ఎందుకు పోదని నిలదీశారు. చెరువుల్లో ఇండ్లు కట్టుకున్న మంత్రుల జోలికి హైడ్రా పోవడం లేదని మండిపడ్డారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి సొంత ఇల్లు రెడ్డి కుంటలో ఉన్నది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి పొరపాటున ఓటేస్తే మీ వేలుతో మీ కంటినే పొడుచుకున్నట్టు అవుతుందని సూచించారు. వంద రోజుల్లో అన్ని హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ దారుణంగా తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంట్లో ఉన్న ఇద్దరు వృద్ధులకు పెన్షన్, ఆడబిడ్డలకు నెలకు 2,500 ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పింది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. కేంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించింది. కళ్యాణ లక్ష్మి కింద కేసీఆర్ కేవలం లక్ష రూపాయలు ఇస్తున్నారని, మేం అధికారంలోకి వస్తే తులం బంగారం కూడా ఇస్తామని కాంగ్రెస్ నేతలు అబద్ధపు మాటలు చెప్పారని గుర్తుచేశారు. చదువుకునే ఆడపిల్లలకి స్కూటీలు ఇస్తామన్నారు. స్కూటీలు లేవు కానీ కాంగ్రెస్ నేతల లూటీ మాత్రం ఆగడం లేదని కేటీఆర్ విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమేమని ఎద్దేవా చేశారు. హైదరాబాదులోని బస్తీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ తమ ఇంటిని కూలగొడుతుందో అని భయంతో బతుకుతున్నారు. తన ఇల్లు కూలగొడతారన్న భయంతో కూకట్ పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు ఏ రోజూ పేదోడి ఇంటిని కూలగొట్టలేదు.కసులకు భయపడితే లీడర్లు కాలేరు. న్యాయం కోసం ధర్మం కోసం కొట్లాడాలి. 420 హామీల అమలు ఎప్పుడు అని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ నిలదీయండి. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతమ్మను గెలిపించుకునే బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలు అందరి మీద ఉంది. చరిత్రలో తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లిం మంత్రి గానీ, ముస్లిం ఎమ్మెల్యే గాని, ముస్లిం ఎమ్మెల్సీ గాని లేరు. అమీర్ అలీ, అజారుద్దీన్‌లకు టికెట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసింది. తాను మోడీ దగ్గర స్కూల్‌కు, చంద్రబాబు దగ్గర కాలేజీకి వెళ్లి, రాహుల్ గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్నా అని రేవంత్ చెప్పుకుంటున్నాడు. కేసీఆర్ దగ్గర హైస్కూల్ చదువుతుంటే ఫేయిల్ అయిండని పార్టీ నుంచి వెళ్లగొట్టారు. ఆ విషయాన్ని రేవంత్ గమనించాలని కేటీఆర్ సూచించారు.



## ప్రాజెక్టులపై కాంగ్రెస్‌కు కనీస జ్ఞానం లేదు : హరీశ్‌రావు



**హైదరాబాద్,సెప్టెంబర్19(జై భీమ్ న్యూస్):**

కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరిమీద ఒకరు తూటాలు పేల్చుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మరోసారి కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి ఎక్స్ వేదికగా స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై సెటైరికల్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రాజెక్టులపై కనీస జ్ఞానం లేదని విమర్శించారు. మేడిగడ్డ టు మల్లన్న సాగర్ – మొత్తం ప్రాజెక్ట్ ఖర్చు రూ. 84,000 కోట్లు అయితే.. జస్ట్ తమ్మిడి హెట్టి టు ఎల్లంపల్లి కి రూ. 35,000 వేల కోట్లట! కాళేశ్వరం పథకంతో 37 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు ఇవ్వాలనేది లక్ష్యం అయితే, ప్రాణహిత– చేవెళ్ల ప్రాజెక్టుతో కేవలం 4.47 లక్షల ఎకరాలకే సాగు నీరట! కాళేశ్వరంలో నీటి వినియోగం 240 అయితే, ప్రాణహిత చేవెళ్లలో 80 మాత్రమేనట కాళేశ్వరం ప్రాజెక్టుతో పోల్చితే మూడో వంతు ఖర్చు చేస్తూ, పదోవంతు ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వరట! 35 వేల కోట్లు ఖర్చు చేసి, కేవలం 4.47 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలనే ఆలోచన అద్భుతం. అమోఘం. కాంగ్రెస్ ప్రభుత్వ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ఇది మరో నిదర్శనం. ఇది కదా అసలైన మార్పంటే?' అంటూ మాజీ హరీష్‌రావు ట్వీట్ చేశారు.

**పండుగలకు వస్తే ప్రజలకు పాపమైంది: హరీశ్‌రావు**

పండుగలు వస్తే ప్రజలకు పాపమైంది అన్నట్టుగా ప్రజల నుంచి భారీగా దండుకునేందుకు ప్రజలు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని హరీశ్‌రావు మండిపడ్డారు. దీనిలోభాగంగా దసరాకు ప్రత్యేక బస్సుల పేరుతో అదనంగా 50 శాతం అధికంగా ఛార్జీలు వసూలు చేస్తామని టీజీఎస్ ఆర్టీసీ ప్రకటించడంపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పండుగలు వస్తే చాలు ఆర్టీసీ బస్సు ఛార్జీలు అడ్డగోలుగా పెంచి ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దమవుతుండటం సిగ్గుచేటు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పల్లె వెలుగు సహా అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో టికెట్ ధరలు విపరీతంగా పెంచి బతుకమ్మ, దసరా పండుగ సమయంలో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల నుంచి ముక్కు పిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గం అని నిప్పులు చెరిగారు. అదనపు సర్వీసుల పేరిట 50శాతం అదనపు ఛార్జీల దోపిడీ.. ప్రయాణికులకు పెను భారంగా మారుతున్నది. పండుగ సంబురం లేకుండా చేస్తున్నది అని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచకుండా, రెగ్యులర్‌గా నడిచే బస్సులకే పండుగ స్పెషల్ బోర్డులు తగిలించి చేస్తున్న ఈ దోపిడీ ముమ్మాటికీ ప్రజాపీడనే అవుతుంది. తెలంగాణ ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమేనా ప్రజా పాలన, ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి? అని హరీశ్‌రావు నిలదీశారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

**420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ప్రజలు తరుముతారు :కేటీఆర్**

**హైదరాబాద్,సెప్టెంబర్19(జై భీమ్ న్యూస్):**



వచ్చే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ జైత్రయాత్రతో ప్రజలు సురుకు పెట్టాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. పొరపాటున మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే సంక్షేమ పథకాలు అమలు కావని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రేపటి తెలంగాణ భవిష్యత్తును జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక డిసైడ్ చేస్తుందన్నారు కేటీఆర్. అరచేతిలో వైకుంఠం చూపించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్‌లో గులాబీ జైత్రయాత్రతోనే సురుకుపెట్టాలన్నారు. పొరపాటున కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన అవసరం తమకు లేదని ఆ పార్టీ నాయకులు భావిస్తారని చెప్పారు. కారు కావాలో కాంగ్రెస్, బీజేపీ బేకార్ గాల్లు కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. తెలంగాణ రక్షగా, గొంతుగా ఉన్న కేసీఆర్‌ను లేకుండా చేయాలన్నదే బిజెపి, కాంగ్రెస్ ఉమ్మడి లక్ష్యం అన్నారు. బీఆర్ఎస్ పార్టీని ఖతం చేస్తే కాంగ్రెస్‌ను ఈజీగా ఫుట్ బాల్ ఆడుకోవచ్చని బీజేపీ భావిస్తుందన్నారు. రేవంత్ ప్రభుత్వం చేసిన మోసంతో రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ సంతోషంగా లేదన్న కేటీఆర్, గీతక్క ,సీతక్క ,సురేఖ అక్క లు మాత్రమే సంతోషంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ బిజెపిల జాయింట్ వెంచర్ రేవంత్ ప్రభుత్వం అని కేటీఆర్ విమర్శించారు. రాహుల్ గాంధీ ఓట్ చోర్ అంటున్న మోడీని, మోసగాడనే అదానీని రేవంత్ వెనుకేసుకొస్తున్నాడని చెప్పారు. రాహుల్ బేకార్ అన్న గుజరాత్ మోడల్ ను ప్రశంసించిన రేవంత్, వేటకుక్క అన్న సిబిఐని కేసీఆర్ మీదకే ప్రయోగించాడని తెలిపారు. దేశంలోని ముస్లింల మనోభావాలకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా రాజ్యసభలో బీఆర్ఎస్ ఓటు వేసిందన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణలను దేశంలో అందరి కంటే ముందు రేవంత్ ప్రభుత్వమే అమలు చేసిందని గుర్తుచేశారు. ఇలా ఎందుకు చేశారో చెప్పాలని ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ మంత్రులు, నేతలను ముస్లీంలు నిలదీయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. చరిత్రలో తొలిసారి ముస్లీం మంత్రి లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం

**సీబీఐకి అప్పగించాలని ఆలోచన**

**హైదరాబాద్, సెప్టెంబర్19(జై భీమ్ న్యూస్):**

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ వ్యవహారంపై సిట్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విచారణలో భాగంగా సిట్ అధికారులు కీలక ఆధారాలను సేకరించారు. ఆ క్రమంలో పలువురిని సైతం విచారించారు. అందులోభాగంగా ముఖ్యమైన ఆధారాలను సేకరించిన సంగతి తెలిసిందే. మరో వైపు రూ. లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారాన్ని సైతం ఇప్పటికే రేవంత్ సర్కార్ సీబీఐకి అప్పగించిన విషయం విదితమే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అయితే కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విపక్ష పార్టీల్లోని కీలక నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురు నేతల ఫోన్లు సైతం ట్యాపింగ్ గురైనట్లు గుర్తించారు. దీంతో ఈ వ్యవహారంపై రేవంత్ సర్కార్ సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అంతేకాకుండా.. పలువురు పోలీస్ ఉన్నతాధికారులు సైతం ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగించేందుకు రేవంత్ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించింది. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వంపై నాటి ప్రతిపక్ష పార్టీలు విమర్శలు గుప్పించాయి. దాంతో తాము అధికారంలోకి వస్తే ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామని అప్పటి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ క్రమంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దాదాపు 13 నెలల విచారణ అనంతరం నివేదికను ప్రభుత్వానికి అప్పగించింది. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగిస్తూ.. రేవంత్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. అలాగే ఫోన్ ట్యాపింగ్ కేసును సైతం సీబీఐకి అప్పగించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

## మంటకలిసిన మానవత్వం

**వృద్ధురాలి మృతదేహాన్ని అడవిలో వదిలేసిన 108 సిబ్బంది**

**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్19(జై భీమ్ న్యూస్):**

సమాజంలో రోజురోజుకూ మానవత్వం మంటకలిసిపోతుంది. ఈ కోవలోనే ఓ వృద్ధురాలి మృతదేహాన్ని నట్టఅడవిలో 108 సిబ్బంది వదిలేసిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం ఈర్లపెంటకు చెందిన మండ్లి గురువమ్మ(29) అనే మహిళ గత పది రోజుల క్రితం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్లింది. పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి మహబూబ్ నగర్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. అక్కడ కూడా పరిస్థితి చేయి దాటిపోవడంతో తీవ్ర అనారోగ్యంతో గురువమ్మ గురువారం సాయంత్రం మరణించింది. కాగా మృతదేహాన్ని 108 అంబులెన్స్ లో తీసుకువచ్చిన సిబ్బంది ఫరహాబాద్ చౌరస్తా వద్ద అడవిలో సాయంత్రం 6 గంటలకు వదిలి వెళ్లారు. అక్కడి నుంచి తమ స్వగ్రామమైన ఈర్లపెంటకు మృతదేహాన్ని ఎలా తీసుకువెళ్లాలి అన్నది అర్థం కాక రాత్రి అంతా మృతదేహం వద్ద రోదిస్తూ ఉండిపోయారు. ప్రభుత్వ వాహనమే కదా మా పెంటలో వదిలి పెట్టాలని వైద్య సిబ్బందిని వేడుకున్న పట్టించుకోకుండా అడవిలో వదిలిపెట్టి వెళ్ళిపోయారని చెంచులు ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో మేము నిద్రలో ఉండగా మృతదేహాన్ని ఇలా అడవిలో వదిలి వెళ్ళడం ఏంటని చెంచులు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఐటీడీఏ అధికారులకు శుక్రవారం ఉదయం నుంచి ఎన్నిసార్లు ఫోన్ చేసినా సమాధానం లేకపోవడంతో ఆటోలో మృతదేహాన్ని ఈర్లపెంటకు తీసుకెళ్లామని చెంచులు పేర్కొన్నారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా

**అభివృద్ధే నా లక్ష్యం : కడియం శ్రీహరి**

**హైదరాబాద్,సెప్టెంబర్19(జై భీమ్ న్యూస్):**


ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. అభివృద్ధి చేస్తానని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు తాను మాట ఇచ్చానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. తనను ప్రజలు నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమితో ఈ నియోజకవర్గానికి అన్యాయం జరుగుతుందని తాను భావించానని తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తేనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని అనుకున్నానని చెప్పారు. దాంతో ఏడాదిన్నరగా కాంగ్రెస్ పార్టీతో కలిసి తాను పని చేస్తున్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. దేవాదుల కాల్వలు బాగు చేయాలని సీఎం రేవంత్‌ను కోరానన్నారు. అలాగే స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి అండగా ఉన్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నిధులు సైతం అందించారని చెప్పారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్‌లో పైవిధంగా స్పందించారు. ఇక బీఆర్ఎస్ నుంచి గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి రాజీనామా చేయాలంటూ నియోజకవర్గం వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించాయి. ఆ క్రమంలో నియోజకవర్గంలోని ఓటర్లు.. కడియం శ్రీహరి రాజీనామా చేయాలంటూ పోస్టు కార్డుల ద్వారా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్నారు. మరోవైపు.. నియోజకవర్గంలో ఎక్కడా యూరియా దొరకడం లేదని రైతులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో రాజీనామా చేయాలంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని రైతులు సైతం డిమాండ్ చేస్తున్నారు.

## సీఐడీ అదుపులో ఆర్డీవో మురళి

**అమరావతి, సెప్టెంబర్19(జై భీమ్ న్యూస్):**


మదనపల్లె పూర్వ ఆర్డీవో మురళిని తిరుపతి సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి సబ్ కలెక్టరేట్లో ఫైల్స్ దహనం కేసులో మురళికి సుప్రీం కోర్టు నిన్న (గురువారం) బెయిల్ రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం మురళిని సీఐడీ పోలీసులు అదుపులోకి తీసుకుని తిరుపతి పద్మావతిపురంలోని సీఐడీ కార్యాలయానికి తరలించారు. రెవెన్యూ ఫైళ్ల దహనంపై దాదాపు ఆరు గంటల పాటు మురళిని సీఐడీ అధికారులు విచారించారు. అనంతరం అతడిని చిత్తూరు కోర్టుకు తరలించారు. ఈకేసులో ఏ2గా ఉన్న మురళి.. మదనపల్లె ఆర్డీవోగా ఉన్న సమయంలో ప్రభుత్వ భూముల ఫ్రీహోల్డ్‌లో అనేక అక్రమాలు చేసినట్లు సీఐడీ తేల్చింది. మొత్తం 48,360 ఎకరాల్లో, సుమారు 22,523 ఎకరాలు విధి విధానాలకు విరుద్ధంగా అక్రమంగా ఫ్రీహోల్డ్ చేసినట్లు గుర్తించింది. ప్రభుత్వ మార్పు తరువాత, ఈ అక్రమాలకు సంబంధించిన ఆధారాలను నాశనం చేయాలనే ఉద్దేశంతో ఏ1 గౌతమ్ తేజ్, ఏ3 వి. మాధవరెడ్డి, ఏ4 తుకారాంలతో కలిసి కార్యాలయానికి నిప్పు పెట్టించినట్లు విచారణలో సీఐడీ అధికారులు తేల్చారు. కాగా.. గతేడాది ఫైళ్ళ దహనం కేసులో ఏ2 నిందితుడుగా మురళిపై కేసు నమోదు అయ్యింది. ముందస్తు బెయిల్ కోసం మురళి హైకోర్టును ఆశ్రయించగా.. కోర్టు తిరస్కరించింది. దీంతో సుప్రీం కోర్టు వెళ్లి మధ్యంతర బెయిల్ పొందారు మురళి. అయితే గత జులై 8న తిరుపతిలో మురళిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. కానీ.. సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ ఉందని వెంటనే విడుదల చేశారు. ఈ క్రమంలో తాజాగా మురళి ముందస్తు బెయిల్‌ను సుప్రీం కోర్టు రద్దు చేయడంతో.. వెంటనే అతడిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE



# గ్లామర్ డోస్ పెంచేసిన తమన్నా

స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా ఓవైపు సినిమాలు చేస్తూనే.. మరోవైపు స్పెషల్ సాంగ్స్‌తో కుర్రకారు మతిపోగొడుతుంది. తాజాగా మరో ఐటం సాంగ్‌లో కనిపించి.. తన గ్లామర్‌తో సందడి చేసింది తమన్నా. బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్ దర్శకత్వం వహించిన వెబ్ సిరీస్ 'ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్'. ఈ గురువారం నుంచి ఈ సిరీస్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. దీనికి మిశ్రమ స్పందన వచ్చింది. బాలీవుడ్ తీరుతెన్నులపై ఈ సిరీస్‌ని రూపొందించారు. ఈ సిరీస్‌లో బాలీవుడ్ నటీనటులతో పాటు రాజమౌళి అతిథి పాత్ర చేశారు. అయితే ఈ సిరీస్‌లో తమన్నా ప్రత్యేక సాంగ్‌లో మెరిసింది. 'గఫూర్' అంటూ సాగే ఈ వీడియో సాంగ్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సాంగ్‌లో తమన్నా.. గ్లామర్ డోస్ పెంచేసింది. హాట్ ఎక్స్‌ప్రెషన్స్.. డ్యాన్స్ మూవ్స్‌తో చెలరేగిపోయింది. ప్రస్తుతం ఈ పాట వైరల్ అవుతోంది. ఈ పాటలో ఒకప్పటి బాలీవుడ్ విలన్స్ శక్తి కపూర్, గుల్షన్ గ్రోవర్, రంజీత్ కనిపించడం విశేషం. ఈ పాటను మీరూ ఓ లుక్కేయండి..









# దక్షపై మంచు మనోజ్ ఆసక్తికర వ్యాఖ్యలు

నటుడు మంచు మనోజ్ తన సోదరి మంచు లక్ష్మి, తండ్రి మోహన్ బాబు ప్రధాన పాత్రలలో నటిస్తున్న కొత్త చిత్రం 'దక్ష'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమా ట్రైలర్‌ను చూసిన ఆయన, సోషల్ మీడియా వేదికగా తన స్పందనను పంచుకున్నారు. 'దక్ష: ది డెడ్లీ కాన్స్పిరసీ' ట్రైలర్ చాలా ఇంటెన్స్‌గా, పవర్‌ఫుల్‌గా ఉందని మనోజ్ పేర్కొన్నారు. తన సోదరి లక్ష్మిని ఇలాంటి ఒక ఉత్కంఠభరితమైన థ్రిల్లర్‌లో చూడటానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. రేపు (సెప్టెంబరు 19) ఈ చిత్రం రిలీజ్ అవుతున్న సందర్భంగా తన తండ్రి మోహన్ బాబుకు, చిత్ర యూనిట్ మొత్తానికి బ్లాక్‌బస్టర్ విజయం దక్కాలని మనోజ్ ఆకాంక్షించారు. ప్రస్తుతం తెలుగు సినిమా విజయాల పరంపర కొనసాగుతోందని, 'దక్ష' చిత్రంతో ఆ విజయ పరంపర మరింత ముందుకు వెళ్లాలని ఆశిస్తున్నట్లు తన పోస్టులో పేర్కొన్నారు. ఈ చిత్రంలో నటిస్తున్న విలక్షణ నటుడు సముద్రఖని, దర్శకుడు ఎంవీ కృష్ణతో పాటు ఇతర నటీనటులు విశ్వంత్, చిత్ర శుక్ల, సాంకేతిక నిపుణులకు కూడా ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యుల సినిమాకు మద్దతుగా మంచు మనోజ్ చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.



'కహో నా ప్యార్ హై', 'గదర్' వంటి చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న బాలీవుడ్ సీనియర్ నటి అమీషా పటేల్, తన వ్యక్తిగత జీవితం గురించి, ముఖ్యంగా తాను ఇప్పటికీ పెళ్లి చేసుకోకపోవడానికి గల కారణాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. కేవలం తన కెరీర్ కోసమే ఎన్నో పెళ్లి ప్రతిపాదనలను తిరస్కరించినట్లు ఆమె వెల్లడించారు. ఇటీవల ఓ ప్రముఖ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో 50 ఏళ్ల అమీషా పటేల్ ఈ విషయాలపై మాట్లాడారు. తనను పెళ్లి చేసుకోవాలనుకున్న చాలా మంది, పెళ్లి తర్వాత నటన పూర్తిగా మానేసి, ఇంటికే పరిమితం కావాలని షరతు పెట్టారని ఆమె తెలిపారు. అయితే, తన కెరీర్‌ను అంత సులువుగా వదులుకోవడానికి ఇష్టపడక, అలాంటి ప్రతిపాదనలను సున్నితంగా తిరస్కరించినట్లు స్పష్టం చేశారు. ప్రేమించే వ్యక్తులు కెరీర్‌లో రాణించడానికి ప్రోత్సాహం ఇవ్వాలని ఆమె అభిప్రాయపడ్డారు. సినిమాల్లోకి రాకముందే తనకు ఒకరితో సీరియస్ రిలేషన్‌షిప్ ఉండేదని అమీషా గుర్తుచేసుకున్నారు. ఇద్దరి కుటుంబ నేపథ్యాలు, అభిరుచులు కలిసినా, తాను నటిగా మారుతానని చెప్పినప్పుడు, పబ్లిక్ లైఫ్‌లో ఉండే వ్యక్తి వద్దని తన పార్ట్‌నర్ చెప్పడంతో ప్రేమను వదులుకుని కెరీర్‌ను ఎంచుకున్నట్లు ఆమె వివరించారు. తాను పెళ్లికి వ్యతిరేకం కాదని, సరైన, అర్హత ఉన్న వ్యక్తి దొరికితే తప్పకుండా చేసుకుంటానని అమీషా అన్నారు. తనకు ఇప్పటికీ మంచి కుటుంబాల నుంచి పెళ్లి సంబంధాలు వస్తున్నాయని, తనలో సగం వయసున్న వారు కూడా డేటింగ్‌కు ఆహ్వానిస్తున్నారని తెలిపారు. వయసుతో సంబంధం లేకుండా మానసిక పరిపక్వత ఉన్న వ్యక్తి అయితే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆమె పేర్కొన్నారు. ఇక అమీషా పటేల్ కెరీర్ విషయానికొస్తే, గతేడాది 'గదర్ 2' చిత్రంతో భారీ బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నారు. సన్నీ డియోల్‌తో కలిసి నటించిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.686 కోట్లు వసూలు చేసి సంచలనం సృష్టించింది. ఆ తర్వాత ఆమె 'తౌబా తేరా జల్వా' అనే చిత్రంలో కనిపించారు.